f /manamnews
www.manamnews.com

# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

తిరుపతి
సోమవారం
11-09-2023
వెల. రూ.5
• సంపుటి : 7 • సంచిక : 248
పేజీలు : 8

AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA | HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM

శ్రావణ మాసం, సోమవారం, తిథి : ద్వాదశి మ.11.52 వరకు, నక్షత్రం: పుష్యమి, సా:08.01 వరకు, వర్జ్యం: ఉ.10.25-12.13 వరకు, దుర్ముహూర్తం: మ.03.03-03.52 వరకు, రాహుకాలం: ఉ.07.38-09.09 వరకు



## బై బై భారత్..

### వియత్నాం బయల్దేరిన బైడెన్..!

వియత్నాం, సెప్టెంబర్ 10 : అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ జీ20 సదస్సును ముగించుకొని వియత్నాం బయల్దేరి వెళ్లారు. ఆయన ఆదివారం ఉదయం రాజ్‌ఘాట్‌లో మహాత్మ గాంధీ సమాధి వద్ద నివాళి అర్పించారు. అనంతరం విమానాశ్రయానికి చేరుకొన్నారు. అక్కడి నుంచి తన ఎయిర్ ఫోర్స్‌వ్యాన్ విమానం లో బయల్దేరి వెళ్లారు. బైడెన్ అధికారం చేపట్టిన తర్వాత భారత్‌లో తొలిసారి పర్యటించారు. తాజాగా వియత్నాం పర్యటనలో కూడా ఆయన ద్వైపాక్షిక సంబంధాల బలోపేతంపై ఎక్కువ దృష్టి సారించనున్నారు. ఆది, సోమవారాలు ఆయన అక్కడే ఉంటారు. అక్కడి కార్యకలాపాల్లో కూడా ఆయన మాస్క్ ధరించే పాల్గొననున్నారు.

## భూకంపానికి 2వేల మంది బలి..

5

మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం!..
శిథిలాల కిందే అనేక మంది



# ఢిల్లీ డిక్లరేషన్ సక్సెస్



### ముగిసిన జీ20 శిఖరాగ్ర సదస్సు

నవంబర్ చివరి వారంలో జీ21 వర్చువల్ సమావేశం : మోడీ
యునైటెడ్ నేషన్స్‌ను సంస్కరించాలని డిమాండ్
సవాళ్ల పరిష్కారం కోసం కలిసికట్టుగా పని చేద్దాం!..
భారత్ జీ20 ప్రెసిడెన్సీపై ప్రపంచ దేశాలు సంతృప్తి
రాజ్‌ఘాట్‌లో మహాత్మా గాంధీ సమాధి వద్ద దేశాధినేతల నివాళులు

### బ్రెజిల్ చేతికి జీ20 పగ్గాలు..

కూటమి అధ్యక్ష బాధ్యతలు బ్రెజిల్‌కు అప్పగించిన భారత్
సంస్కృత శ్లోకం చదివి, సుత్తి అప్పగించిన మోడీ



వివరాలు.. 2లో



### బ్రిటన్‌లో చైనీయుల గూఢచర్యం..!

బ్రిటన్ రహస్య చట్టాల కింద ఇటీవల అక్కడ ఇద్దరు చైనీయులు అరెస్టయినట్లు యూకే మీడియా వెల్లడి
రిషి సునాక్ ఆందోళన
జీ20 సదస్సులో ఈ విషయాన్ని చైనా ప్రధానమంత్రి దృష్టికి తీసుకెళ్లిన బ్రిటన్ ప్రధాని

వివరాలు.. 5లో



### ఢిల్లీ డిక్లరేషన్ వెనుక భారీ కసరత్తు

200 గంటలు.. 300 సమావేశాలు.. 15 ముసాయిదాలు..

20 సదస్సు సక్సెస్ వెనుక 'సూపర్ మ్యాన్' అమితాబ్..

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 10 :** జీ20 శిఖరాగ్ర సదస్సులో నేతల మధ్య కుదిరిన ఢిల్లీ డిక్లరేషన్‌పై ఏకాభిప్రాయం సాధించడానికి భారత దౌత్యవేత్తల బృందం విశేష కృషి చేసినట్లు షెర్పా అమితాబ్ కాంత్ ఆదివారం తెలిపారు. దాదాపు 200 గంటల పాటు నిరంతర చర్చలు జరిపినట్లు వెల్లడించారు. అదనపు కార్యదర్శులైన ..మిగతా 2లో

### మంచిమాట

జీవితం ఆనందంగా ఉండాలంటే ఈ రెండు సూత్రాలు పాటించండి
క్షమించలేని వారిని మర్చిపోవాలి
మర్చిపోలేని వారిని క్షమించేయాలి
శుభోదయం

# చంద్రబాబు.. జైలుకు



**14 రోజుల రిమాండ్**

45 ఏళ్ల రాజకీయ జీవితంలో ఫస్ట్ టైమ్
జుడీషియల్ రిమాండ్ విధించిన మేజిస్ట్రేట్

చంద్రబాబును ఏ37గా పేర్కొన్న సీఐడీ

స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో నిందితులుగా
ఎనిమిది గంటల పాటు సుదీర్ఘ వాదనలు
సెక్షన్ 409 పైనే ఎక్కువ సేపు ఆర్గ్యుమెంట్స్
బెజవాడ నుంచి భారీ సెక్యూరిటీతో తరలింపు
నేడు హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్







తెలుగుదేశం అధినేత చంద్రబాబుకు విజయవాడలోని ఏసీబీ (థర్డ్ అడిషనల్ సెషన్స్) కోర్టు 14 రోజుల పాటు (ఈ నెల 22 వరకు) జ్యుడీషియల్ రిమాండ్ విధించింది. తీర్పు రావడంతోనే ఆయనను భారీ పోలీసు భద్రత నడుమ విజయవాడ నుంచి రాజమండ్రి సెంట్రల్ జైలుకు పోలీసులు తరలించారు. జడ్ ప్లస్ కేటగిరీ భద్రతతో ఉన్నందున ఆయనను సబ్ జైలుకు బదులుగా సెంట్రల్ జైలుకు తరలించాల్సి వచ్చింది. నాలుగున్నర దశాబ్దాలకు పైగా రాజకీయ జీవితంలో అనేక అవినీతి ఆరోపణలు ఎదుర్కొన్నప్పటికీ ఫస్ట్ ఆయన జైలుకు వెళ్లారు. స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ కేసులో ప్రజాధనం దుర్వినియోగమైనట్లు జీఎస్టీ దర్యాప్తు వివరాల ఆధారంగా కేసు నమోదు చేసిన అవినీతి నిరోధక శాఖ, సీఐడీ విభాగాలు చంద్రబాబును అరెస్టు చేసి కోర్టులో హాజరుపర్చగా మేజిస్ట్రేట్ జుడీషియల్ రిమాండ్ విధించారు.

వివరాలు.. 2లో



## చంద్రబాబుపై కేసు రాజకీయ ప్రేరేపితం..

### ఆధారాల్లేకుండానే సెక్షన్-409 ఎలా..?

చంద్రబాబుపై చేసినవి ఆధారాల్లేని ఆరోపణలు
గవర్నర్ అనుమతి లేకుండా చంద్రబాబును అరెస్ట్ చేశారు
సీఐడీ అధికారులు, పోలీసుల 48 గంటల ఫోన్ సంభాషణలు సమర్పించేలా ఆదేశాలివ్వండి: సిద్ధార్థ లూథ్రా

వివరాలు.. 2లో



### రాష్ట్ర వ్యాప్తంగా 144 సెక్షన్ విధింపు

## నేడు రాష్ట్ర బంద్

చంద్రబాబుకు రిమాండ్..
రాష్ట్ర బంద్‌కు పిలుపునిచ్చిన టీడీపీ
చంద్రబాబు అక్రమ అరెస్టుకు రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు
తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు పిలుపు

2



### చంద్రబాబుకు నా మద్దతు కొనసాగుతుంది

రాజకీయాలు ప్రశాంతంగా ఉంటాయని ఎప్పుడూ అనుకోవద్దు
విశాఖపట్నంలో నాపై గొడవ జరిగినప్పుడు చంద్రబాబు వచ్చి మాకు మద్దతు తెలిపారు
మన కోసం ఓ వ్యక్తి నిలబడినప్పుడు...
తిరిగి ఆ వ్యక్తి కోసం నిలబడటం సంస్కారం
జనసేన అధినేత పవన్ కల్యాణ్



2



2

### మా నాన్న పోరాట యోధుడు..

కన్నీళ్లతో రాష్ట్ర ప్రజలకు లోకేశ్ లేఖ

### తప్పు చేస్తే ఆలస్యం అయినా శిక్ష పడాల్సిందే

చంద్రబాబుకు 14 రోజులు రిమాండ్‌తో న్యాయం, ధర్మం గెలిచినట్లయ్యింది
న్యాయస్థానం మీద ప్రజలకు మరింత నమ్మకం పెరిగింది
ఇది ఆరంభం మాత్రమే, ఇంకా వేల కోట్ల అవినీతి చరిత్ర చంద్రబాబుది
ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ



**తాడేపల్లిగూడెం, సెప్టెంబర్ 10 (మనం న్యూస్):** స్కిల్ డెవలప్మెంట్ కేసులో చంద్రబాబు నాయుడికి ఏసీబీ కోర్టు 14 రోజుల పాటు రిమాండ్ విధించడంతో న్యాయం, ధర్మం గెలిచిందన్నారు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ. చంద్రబాబు నాయుడికి ఏసీబీ కోర్టు రిమాండ్ విధించిన అనంతరం కొట్టు సత్యనారాయణ మాట్లాడుతూ.. ..మిగతా 2లో

### చట్టానికి ఎవ్వరూ అతీతులు కారు

త్వరలో రామోజీరావుకు కూడా ఇదే గతి పడుతుంది
ఇకపై వ్యవస్థలను మేనేజ్ చేయడం కుదరదు
చంద్రబాబు మీద ఇంకా ఏడు కేసులున్నాయి
పదేళ్లు శిక్ష పడుతుంది : ఎంపీ విజయ్ సాయిరెడ్డి
మా ప్రభుత్వం ధర్మాన్ని కాపాడే భాద్యత తీసుకొంది



**న్యూఢిల్లీ/అమరావతి, సెప్టెంబర్ 10 (మనం న్యూస్):** ఏపీ మాజీ ముఖ్యమంత్రికి రిమాండ్ విధిస్తూ విజయవాడ ఏసీబీ కోర్టు ఇచ్చిన తీర్పుపై రాజ్యసభ ఎంపీ విజయసాయి రెడ్డి స్పందిస్తూ మా ప్రభుత్వం ధర్మాన్ని కాపాడే బాధ్యతను తీసుకుందని.. ఈరోజు చంద్రబాబు జైలుకు వెళ్లారు రేపు రామోజీకి ..మిగతా 2లో

## ఢిల్లీ డిక్లరేషన్ వెనుక భారీ కసరత్తు

(మొదటిపేజీ తరువాయి)

ఈనం గంభీర్, కె.నాగరాజు నాయుడుతో కూడిన దౌత్యవేత్తల బృందం 300 ద్వైపాక్షిక సమావేశాలను నిర్వహించినట్లు తెలిపారు. వివాదాస్పద ఉక్రెయిన్ అంశంపై ఇతర దేశాల్లోని తమ సహచరులతో 15 ముసాయిదాలను పంచుకున్నట్లు వివరించారు. వీరందరి కృషి వల్లే జీ20 సదస్సు తొలిరోజే నేతల మధ్య ఏకాభిప్రాయం సాధ్యమైందన్నారు. 'మొత్తం జీ20 సదస్సులో అత్యంత సంక్లిష్టమైన భాగం భౌగోళిక రాజకీయాలపై (రష్యా-ఉక్రెయిన్) ఏకాభిప్రాయం తీసుకురావడం. ఇది 200 గంటల పాటు నిరంతర చర్చలు, 300 ద్వైపాక్షిక సమావేశాలు, 15 ముసాయిదాల వల్లే సాధ్యమైంది. నాగరాజు నాయుడు, గంభీర్ ఈ విషయంలో తనకు ఎంతో సహకరించారు అని అమితాబ్ కాంత్ చెప్పారు. జీ20 కూటమి అధ్యక్ష హోదాలో భారత్ శనివారం పెద్ద విజయాన్ని నమోదు చేసింది. పలు అంశాలపై భాగస్వామ్య దేశాల మధ్య విభేదాలు ఉన్నప్పటికీ సంయుక్త ప్రకటనపై ఏకాభిప్రాయాన్ని సాధించగలిగింది. ఉక్రెయిన్ యుద్ధం అంశంలో తలెత్తిన పీటముడిని చాకచక్యంగా పరిష్కరించగలిగింది. సంయుక్త ప్రకటనలో సంబంధిత పేరాను సవరించడం ద్వారా అన్ని దేశాల మద్దతును గెల్చుకోగలిగింది. ఢిల్లీలో జరుగుతున్న శిఖరాగ్ర సదస్సులో.. అధ్యక్ష స్థానంలో ఉన్న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఈ మేరకు ఒక అధికారిక ప్రకటన చేశారు.

## మా నాన్న పోరాట యోధుడు..

విజయవాడ, సెప్టెంబర్ 10 (మనం న్యూస్): ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో టీడీపీ అధినేత చంద్రబాబుకు ఏసీబీ కోర్టు 14 రోజుల రిమాండ్ విధించిన నేపథ్యంలో ఆయన తనయుడు, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ ఏపీ ప్రజలకు లేఖ రాశారు. కన్నీళ్లతో, బరువెక్కిన హృదయంతో రాష్ట్ర ప్రజలకు లేఖ రాస్తున్నా. తెలుగువారి అభ్యున్నతి కోసం మా నాన్న ఎంతో శ్రమించారు. లక్షలమంది జీవితాల్లో మార్పు రావాలని నిత్యం తపించేవారు. మానాన్నకు విశ్రాంతి తీసుకోవడం తెలియదు. నాన్న నుంచి ప్రేరణ పొంది ఆయన అడుగుజాడల్లో నడుస్తున్నా. అమెరికాలో ఉద్యోగం వదిలిమరీ దేశానికి తిరిగివచ్చా. రాజకీయ పగలు, కక్షలకు హద్దులు లేవా? మా నాన్న పోరాట యోధుడు.. నేనూ అంతే. ఈ యుద్ధంలో నాతో కలిసి రావాలని ప్రజలను కోరుతున్నా అని బాధాతప్త హృదయంతో నారా లోకేశ్ లేఖ రాశారు.

## తప్పు చేస్తే ఆలస్యం అయినా శిక్ష పడాల్సిందే

(మొదటిపేజీ తరువాయి)

న్యాయస్థానం మీద ప్రజలకు మరింత నమ్మకం పెరిగింది. చంద్రబాబు నాయుడు వ్యవస్థలను మేనేజ్ చేసుకుంటూ, స్టేలు తెచ్చుకుంటూ అధికారంలో కొనసాగాడు. 14 ఏళ్ళు ముఖ్యమంత్రిగా చేసిన మొట్టమొదటి ముఖ్యమంత్రి ఈరోజు రిమాండ్‌కు పంపడం జరిగింది. తప్పు చేస్తే ఆలస్యం అయినా శిక్ష పడవాల్సిందే అని ఈరోజు నిరూపితం అయింది. ఇది ఆరంభం మాత్రమే, చంద్రబాబుకి సంబంధించి ఇంకా వేల కోట్ల కుంభకోణాలు బయటపడాల్సిన అవసరం ఉంది. అవన్నీ ఒకదాని తర్వా త ఒకటి బయటకు వస్తాయి. ప్రభుత్వానికి చంద్రబాబు మీద ఎటువంటి వ్యతిరేక భావం లేదు. ప్రతీకారం తీర్చుకోవలన్న ఆకాంక్ష, ఆలోచన లేవు. ఇదంతా చట్టం తన పని తాను చేసుకుపోతుంది అనడానికి ఒక ఉదాహరణ మాత్రమే' అని అన్నారు కొట్టు సత్యనారాయణ.

## చట్టానికి ఎవ్వరూ అతీతులు కారు

(మొదటిపేజీ తరువాయి)

కూడా ఇదే గతి పడుతుందన్నారు. ఏపీ స్కిల్ డెవలప్మెంట్ స్కాంలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నేరానికి పాల్పడినట్లు పేర్కొంటూ ఏసీబీ కోర్టు ఇచ్చిన తీర్పుపై రాజ్యసభ ఎంపీ విజయ సాయి రెడ్డి మాట్లాడుతూ.. ఏ కుట్ర చేసినా వ్యవస్థలను మేనేజ్ చేసి తప్పించుకోవచ్చనే భావనలో చంద్రబాబు ఉన్నాడని చట్టానికి ఎవ్వరూ అతీతులు కారన్న విషయం ఈ రోజు అర్థమై ఉంటుందని అన్నారు. చట్టానికి అందరూ లోబడి పని చేయవల్సిందేనని చంద్రబాబు మీద ఈ ఒక్క కేసే కాదు ఇంకా ఏడు కేసులు ఉన్నాయన్నారు. ఇప్పటి వరకూ ఎలాగోలా వ్యవస్థలను మేనేజ్ చేసాడు ఇక ఇప్పుడు కుదరదని ఈ కేసులో చంద్రబాబుకు తప్పకుండా పది సంవత్సరాలు జైలు శిక్ష పడుతుందని తర్వాత రామోజికి కూడా జైలు శిక్ష తప్పదని అన్నారు. చంద్రబాబుపై ఎటువంటి రాజకియ కక్ష లేదని అవినీతి చేసాడు కాబట్టే కోర్టు రిమాండ్ విధించిందని దర్మాన్ని కాపాడే భాద్యత ఈ ప్రభుత్వం తీసుకొందన్నారు.

# చంద్రబాబు.. జైలుకు



విజయవాడ, సెప్టెంబర్ 10 (మనం న్యూస్): స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టులో వచ్చిన ఆరోపణలపై రిమాండ్ విధించాలన్న సీఐడీ అభ్యర్థనపై విజయవాడ ఏసీబీ కోర్టు తీర్పును వెలువరించింది. చంద్రబాబుకు 14 రోజుల రిమాండ్ విధిస్తూ.. ఏసీబీ కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. ఆ ఉత్తర్వుల్లో ఈనెల 22 వరకు చంద్రబాబుకు రిమాండ్ విధిస్తున్నట్లు పేర్కొంది. స్కిల్ డెవలప్మెంట్ కేసులో చంద్రబాబును ఏపీ సీఐడీ అధికారులు ఆదివారం ఉదయం 8 గంటలకు ఏసీబీ కోర్టులో హాజరుపర్చారు. ఈ క్రమంలో సీఐడీ అధికారులు కోర్టుకు రిమాండ్ రిపోర్టును సమర్పించారు. ఆ రిపోర్టులో.. చంద్రబాబును సీఐడీ ఏ37గా పేర్కొన్నారు. ఈ నేరంలో ఆయనే.. ముఖ్యమైన కుట్రదారని వివరించారు. 2021 డిసెంబరు 9 కంటే ముందు ఈ నేరం జరిగిందని.. వెల్లడించారు. స్కిల్ డెవలప్‌మెంట్‌కు సంబంధించి సీమెన్స్ ప్రాజెక్టు కోసం 6 సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ కేంద్రాలు, 36 టెక్నికల్ స్కిల్ డెవలప్మెంట్ సంస్థలు ఏర్పాటుకు ఒప్పందం చేసుకున్నారని తెలిపారు. ఇందుకోసం.. రాష్ట్రప్రభుత్వ వాటాగా డిజైన్ టెక్ లిమిటెడ్‌కు రూ.371 కోట్లు విడుదల చేశారని..ఏపీ సీఐడీ అధికారులు రిమాండ్ రిపోర్ట్‌లో పేర్కొన్నారు. చెల్లింపులు జరిగిన మొత్తానికి వస్తు సేవలను డిజైన్ టెక్ సంస్థ అందించలేదని సీఐడి పేర్కొంది. రూ.241 కోట్లకు సంబంధించిన లావాదేవీల్లో నకిలీ బిల్లులు ఉన్నట్టు.. మహారాష్ట్రలోని జీఎస్టీ ఇంటెలిజెన్స్ గుర్తించినట్టు తెలిపింది. నకిలీ బిల్లులతో షెల్ కంపెనీల బ్యాంకు ఖాతాల నుంచి.. హవాలా ద్వారా నిధులు కాజేశారని ఆరోపించింది. అంతేకాకుండా, 2015-2019 వరకూ ముఖ్యమంత్రిగా పనిచేసిన డిజైన్ టెక్కు ప్రయోజనం కలిగించేలా వ్యవహరించారని.. సీఐడీ రిమాండ్ రిపోర్టులో పేర్కొంది. ఈ కేసులో తుది లబ్దిదారు.. చంద్రబాబు అని వివరించింది. గతంలో చంద్రబాబు వ్యక్తిగత సహాయకుడు పెండ్యాల శ్రీనివాస్, కిలారు రాజేష్ ద్వారా.. నిధులు స్వీకరించారని తెలిపింది. ఈ కేసులో ఏ1 సహా పలువురు నిందితులను అరెస్ట్ చేశామని సీఐడీ రిపోర్ట్‌లో పేర్కొంది. ఈ నేపథ్యంలో స్కిల్ డెవలప్‌మెంట్ కేసుకు సంబంధించి.. చంద్రబాబు తరుపున విజయవాడ ఏసీబీ కోర్టులో సుప్రీంకోర్ట్ సీనియర్ న్యాయవాది సిద్ధార్థ్ లూథ్రా వాదనలు వినిపించగా.. సీఐడీ తరుపున అదనపు ఏజీ పొన్నవోలు సుధాకర్‌రెడ్డి బృందం వాదనలు వినిపించారు. ఆదివారం ఉదయం 8 గంటలకు తర్వాత ప్రారంభమైన వాదనలు.. మధ్యాహ్నం 2.30 గంటల వరకు కొనసాగాయి. ఆ తర్వాత ఈ కేసులో కోర్టుకు సీఐడీ సమర్పించిన రిమాండ్ రిపోర్టుపై ఇరుపక్షాలు న్యాయవాదులు సుదీర్ఘంగా తమ వాదనలు వినిపించారు. ఇరు వైపులా వాదనలు విన్న న్యాయమూర్తి.. చంద్రబాబుకు రిమాండ్ విధించారు.

**రాష్ట్ర వ్యాప్తంగా 144 సెక్షన్ విధింపు**

స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో అరెస్టయిన చంద్రబాబుకు ఏసీబీ కోర్టు రిమాండ్ విధించిన నేపథ్యంలో.. ఏపీ వ్యాప్తంగా 144 సెక్షన్ అమలు చేయాలని డీజీపీ రాజేంద్రనాథ్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగే అవకాశం ఉన్న నేపథ్యంలోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

## రాజమండ్రి సెంట్రల్ జైలుకు చంద్రబాబు..!

చంద్రబాబుకు రాజమండ్రి జైలుకు తరలించే ఏర్పాట్లు చేస్తున్నారు అధికారులు. ఏసీబీ కోర్టు వద్ద ఐదురకాల పోలీస్ ఫోర్సులను ఏర్పాటు చేశారు. తెలుగు రాష్ట్రాల్లో జైలుకు వెళ్తున్న తొలి మాజీ సీఎం చంద్రబాబే కావడం విశేషం. ర్యాలీలు, నిరసనలకు ఎలాంటి అనుమతి లేదని పోలీసులు హెచ్చరించారు. తీర్పు తర్వాత చంద్రబాబు లాయర్లు రెండు పిటిషన్లు వేశారు. గృహ నిర్బంధానికి అనుమతి కోరుతూ ఓ పిటిషన్ వేశారు. జైలులో ప్రత్యేక సౌకర్యాలు ఉన్న గది కేటాయించాలని మరో పిటిషన్ వేశారు. అయితే చంద్రబాబు లాయర్లు చేసిన విజ్ఞప్తిని న్యాయమూర్తి తోసిపుచ్చారు. మరోవైపు పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎక్కడా లా అండ్ ఆర్డర్ సమస్యలు రాకుండా చర్యలు తీసుకుంటున్నారు. మరోవైపు రేపు సీఐడీ చంద్రబాబు కస్టడీ కోరుతూ కోర్టులో పిటిషన్ దాఖలు చేయనుంది. చంద్రబాబును స్కిల్ స్కాంలో మరింతగా ప్రశ్నించాలని సీఐడీ భావిస్తుంది.

ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ స్కీమ్ స్కామ్‌లో రూ.241 కోట్లు అవినీతి జరిగిందనే అభియోగాలతో.. ఏపీ సీఐడీ పోలీసులు శనివారం ఉదయం 6 గంటలకు చంద్రబాబు నాయుడిని నంద్యాలలో అరెస్టు చేశారు. ఈ కేసులో సీఆర్పీసీ సెక్షన్ 50(1) నోటీస్ ఇచ్చిన సీఐడీ.. 1988 ప్రివెన్షన్ ఆఫ్ కరప్షన్ యాక్ట్ కింద చంద్రబాబును అరెస్ట్ చేసింది. ఈ కేసులో ఏ-1గా చంద్రబాబు ఉండగా, ఏ-2గా అచ్చెన్నాయుడు ఉన్నారు. చంద్రబాబుపై 120(బి), 166, 167,418, 420, 465, 468, 201, 109, రీడ్విత్ 34 మరియు 37 ఐపీసీ సెక్షన్ల కింద కేసు నమోదైంది.



# చంద్రబాబుపై కేసు రాజకీయ ప్రేరేపితం..

విజయవాడ, సెప్టెంబర్ 10 (మనం న్యూస్): స్కిల్ డెవలప్మెంట్ కేసులో టీడీపీ అధినేత చంద్రబాబు అరెస్ట్ నేపథ్యంలో విజయవాడలోని ఏసీబీ కోర్టులో వాదనలు ముగిశాయి. చంద్రబాబు అరెస్ట్‌పై వాదనలు సుదీర్ఘంగా కొనసాగాయి. చంద్రబాబు తరపున సుప్రీంకోర్టు న్యాయవాది సిద్ధార్ధ లూథ్రా వాదించగా.. సీఐడీ తరపున అదనపు ఏజీ పొన్నవోలు సుధాకర్‌రెడ్డి తమ వాదనలు వినిపించారు. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో 409 సెక్షన్ సరికాదని చంద్రబాబు తరపు న్యాయవాది సిద్ధార్థ లూథ్రా స్పష్టం చేశారు. ఆ సెక్షన్ పెట్టాలంటే ముందుగా సరైన ఆధారాలు చూపాలని తన వాదనలు వినిపించారు. రిమాండ్ రిపోర్టు తిరస్కరించాలంటూ నోటీసు ఇచ్చారు. దీంతో తిరస్కరణ వాదనలకు న్యాయమూర్తి అవకాశం కల్పించారు. కేసులో చంద్రబాబు పాత్రపై ప్రాథమిక ఆధారాలు ఉన్నాయా? అని సీఐడీని న్యాయమూర్తి ప్రశ్నించారు. సీఐడీ తరపున అదనపు ఏజీ సుధాకర్‌రెడ్డి వాదనలు వినిపిస్తూ.. శనివారం ఉదయం 6 గంటలకే చంద్రబాబును అరెస్ట్ చేశామని తెలిపారు. 24 గంటల్లోపు కోర్టులో ప్రవేశపెట్టామని వెల్లడించారు. ఈ కేసులో ఇప్పటి వరకు 8 మందిని అరెస్ట్ చేశామని కోర్టుకు వెల్లడించారు. స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్ రాజకీయ ప్రేరేపితమని న్యాయవాది లూథ్రా స్పష్టం చేశారు. 2021లో నమోదైన ఈ కేసులో హైకోర్టులో వాదనలు పూర్తయ్యాయని, తీర్పు కూడా రిజర్వ్ అయ్యింది. ఈకేసు ఎప్పుడో ముగిసిందని తెలిపారు. నిందితులందరికీ బెయిల్ వచ్చిందని లూథ్రా వివరించారు. ఎన్నికలు వస్తున్నాయని, చంద్రబాబును ఇరికించాలనే తిరిగి కేసు ఓపెన్ చేశారని ఆరోపించారు. గవర్నర్ అనుమతి లేకుండా చంద్రబాబును అరెస్ట్ చేశారని చెప్పారు. చంద్రబాబుపై చేసినవి ఆధారాల్లేని ఆరోప ణలని తేల్చిచెప్పారు. ప్రభుత్వం చంద్రబాబును టార్గెట్ చేసిందన్నారు. సెక్షన్-409 చంద్రబాబుకు వర్తించదని, ఏ-35 ఘంటి వెంకట సత్యభాస్కర్ ప్రసాద్‌ను అదుపులోకి తీసుకున్న సమయంలో సెక్షన్-409 వర్తించదన్నారు. ఎఫ్ఐఆర్‌లో చంద్రబాబు పేరు లేదు, కాబట్టి సీఐడీ ఎలా అరెస్ట్ చేస్తుందని ప్రశ్నించారు. రిమాండ్ రిపోర్టులో దర్యాప్తు అధికారి వాడిన భాషను గమనించాలన్నారు. చంద్రబాబును నంద్యాల మెజిస్ట్రేట్ ముందు హాజరుపరిచే అవకాశం ఉంది. అయినా కూడా ప్రభుత్వం వాళ్లనుకున్న చోటే ప్రవేశపెట్టింది. కోర్టు ముందు ప్రవేశపెట్టకుండా 24 గంటలపాటు చంద్రబాబును ఎందుకు నిర్బంధించారో అర్థం కావట్లేదని లూథ్రా వ్యాఖ్యానించారు. సీఐడీ ఆరోపణలు చేసినట్లు చంద్రబాబు లండన్ వెళ్లడం లేదన్నారు. చంద్రబాబును ఉదయం 6 గంటలకు అరెస్ట్ చేసినట్లు సీఐడీ చెబుతోంది. కానీ, బాబును ముందురోజు రాత్రి 11 గంటలకే సీఐడీ పోలీసులు చుట్టుముట్టారని, ఆ సమయం నుంచే అరెస్ట్ చేసినట్టుగా పరిగణలోకి తీసుకోవాలని గుర్తు చేశారు. రాత్రి 11 గంటలకు చుట్టుముట్టి కదలకుండా చేయడం వ్యక్తిగత హక్కులకు భంగం కలిగించడమేనని ఆక్షేపించారు. సీఐడీ అధికారుల కాల్ డేటా రికార్డులను అందించేలా కోర్టు ఆదేశాలు ఇవ్వాలని కోరారు. అరెస్టు చేసిన పోలీసుల 48గంటల కాల్ డేటా కోర్టుకు సమర్పించాలన్నారు. అవినీతి నిరోధక చట్టం ప్రకారం సీఐడీ నడుచుకోలేదని లూథ్రా విమర్శించారు. చంద్రబాబు అరెస్టుకు గవర్నర్ అనుమతి అవసరం. ఇది అనుబంధ పిటిషన్ మాత్రమేనని తెలిపారు. రిమాండ్ రిపోర్టు వరకు మాత్రమే వాదనలు పరిమితం చేయాలని వివరించారు. అరెస్టు అంటే అర్థం ఏమిటో సీఐడీ లాయర్లకు సిద్దార్థ్ లూథ్రా వివరించారు. రిమాండ్ రిపోర్ట్ తిరస్కరించాలని పంజాబ్ మణిందర్ సింగ్ కేసును లూథ్రా ప్రస్తావించారు. ఈ క్రమంలో ఏపీ సీఐడీ అధికారులకు న్యాయస్థానం పలు ప్రశ్నలు సంధించింది. 2021లో కేసు పెడితే ఇప్పటి వరకు చంద్రబాబును ఎందుకు అరెస్ట్ చేయలేదని, ఎఫ్ఐఆర్‌లో ఆయన పేరును ఎందుకు చేర్చలేదని ప్రశ్నించింది. రిమాండ్ రిపోర్ట్‌లో అన్ని అంశాలు చేర్చామని అదనపు ఏజీ పొన్నవోలు సుధాకర్‌రెడ్డి తెలపగా.. 409 సెక్షన్‌పై ఏసీబీ కోర్టులో సుదీర్ఘంగా వాదనలు కొనసాగాయి. మధ్యలో న్యాయమూర్తి పలుమార్లు విరామం ఇచ్చారు. సుమారు గంటపాటు భోజన విరామం అనంతరం మధ్యాహ్నం 1.45 గంటల ప్రాంతంలో తిరిగి ప్రారంభమైన వాదనలు 2.30 గంటల సమయంలో ముగిశాయి. ఉదయం నుంచి సుమారు 6.30 గంటల పాటు ఈ వాదనలు కొనసాగిన నేపథ్యంలో తీర్పుపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.




## చంద్రబాబుకు నా మద్దతు కొనసాగుతుంది: పవన్

మంగళగిరి, సెప్టెంబర్ 10 (మనం న్యూస్): టీడీపీ అధినేత చంద్రబాబుకు తన మద్దతు కొనసాగుతుందని జనసేన అధినేత పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. మంగళగిరిలోని పార్టీ కార్యాలయంలో పార్టీ నేతలతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జీ20 సమావేశాల నుంచి దృష్టి మళ్లించేందుకే చంద్రబాబును అరెస్టు చేశారని ఆరోపించారు. విశాఖపట్నంలో గొడవ జరిగినప్పుడు చంద్రబాబు వచ్చి మాకు మద్దతు తెలిపారు. మన కోసం ఓ వ్యక్తి నిలబడినప్పుడు.. తిరిగి ఆ వ్యక్తి కోసం నిలబడటం సంస్కారం. అందుకే చంద్రబాబుకు మద్దతు ఉంటుందని చెప్పాను అని పవన్ వెల్లడించారు. ఈ ప్రభుత్వం రాజకీయాలను మరోస్థాయికి తీసుకెళ్లిందని విమర్శించారు. వైసీపీ నేతలు రాష్ట్రంలో శాంతి భద్రతల సమస్యలు సృష్టించేందుకు కుట్రలు చేస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రజలు మేల్కొనాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. రాజకీయాలు ప్రశాంతంగా ఉంటాయని ఎప్పుడూ అనుకోవద్దు. కోనసీమ జిల్లాల్లో వారాహి యాత్రపై దాడి చేసేందుకు 2వేల మంది నేరగాళ్లను దించారు. కోనసీమ జిల్లాల్లో 50 మందిని చంపేయాలని పథకం పన్నారు. వైసీపీ మూకల కుట్ర తెలిసి కేంద్ర పెద్దలు దాన్ని అడ్డుకున్నారు. ప్రశ్నించే వారిపై హత్యకేసులు నమోదు చేస్తున్నారు. తణకు, భీమవరంలో వారాహియాత్రపై దాడి చేసేందుకు ప్రయత్నించారు. చట్టాలు సరిగా పనిచేస్తే బెయిల్ వచ్చిన వాళ్లు సీఎం కాలేరన్నారు. రాత్రి నన్ను పోలీసులు అడ్డుకున్నారు.. అప్పుడు నేనేం చేయాలి. అందుకే నడిరోడ్డుపై కూర్చున్నా. వైసీపీ నేతలు యుద్ధం కోరుకుంటున్నారు. మద్య నిషేధం అన్నారు.. దానిపై డబ్బు సంపాదిస్తున్నారు. గంజాయి సరఫరాకు మన రాష్ట్రం రహదారిగా మారింది. జగన్ వైఖరి గురించి కేంద్ర నాయకత్వానికి చెప్పాలని అనుకుంటున్నా. కేంద్ర నాయకులు కూడా ఒక్కోసారి ఏమీ చేయలేరు. ఏపీకి కేంద్రం అండగా నిలిచిందన్న గౌరవం కూడా జగన్కు లేదు అని పవన్ కల్యాణ్ విమర్శించారు.

## నేడు రాష్ట్ర బంద్

విజయవాడ, సెప్టెంబర్ 10 (మనం న్యూస్): ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో చంద్రబాబుకు విజయవాడ ఏసీబీ కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా సోమవారం బంద్ పాటించాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు పిలుపునిచ్చారు. 40 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయ చరిత్ర కలిగిన చంద్రబాబు అక్రమ అరెస్టు, పార్టీ శ్రేణులపై జరిగిన దమనకాండ, జగన్ రెడ్డి కక్షపూరిత రాజకీయాలకు నిరసనగా బంద్ చేపట్టాలని నిర్ణయించామన్నారు. ప్రజాస్వామ్య రక్షణ కోసం జరిగే ఈ కార్యక్రమంలో ప్రజలు, ప్రజా సంఘాలు, ప్రజాస్వామ్యవాదులందరూ స్వచ్ఛందంగా పాల్గొనాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. మరో వైపు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండలాల్లో 144 సెక్షన్‌అమలు చేయాలని అన్ని జిల్లాల ఎస్పీలకు డీజీపీ ఆదేశాలు జారీ చేశారు. అనుమతి లేకుండా ర్యాలీలు, సభలు నిర్వహించకూడదని పోలీసులు హుకుం జారీ చేశారు.

## ఈరోజు ఎన్టీఆర్ ఆత్మకు శాంతి కలుగుతుంది

కృష్ణా, సెప్టెంబర్ 10 (మనం న్యూస్): ఏపీ స్కిల్ డెవలప్మెంట్ స్కాంలో చంద్రబాబుకు ఏసీబీ కోర్టు రిమాండ్ విధించడంపై మాజీ మంత్రి కొడాలి నాని హర్షం వ్యక్తం చేశారు. ఈరోజు అన్న ఎన్టీఆర్ గారి ఆత్మకు శాంతి కలుగుతుందని ఆయన విగ్రహాల నుండి ఆనందభాష్పాలు వస్తున్నాయన్నారు. ఆదివారం విజయవాడ కోర్టు కాంప్లెక్సులోని ఏసీబీ కోర్టులో సుదీర్ఘ వాదనల అనంతరం హైడ్రామా మధ్య చంద్రబాబు స్కిల్ డెవలప్మెంట్ స్కాంలో తీర్పును వెలువరించింది. చంద్రబాబు నేరపూరితమైన కుట్రకు పాల్పడ్డారనడానికి ప్రాథమిక ఆధారాలున్నాయని తెలుపుతూ కోర్టు ఇచ్చిన తీర్పుపై మాజీ మంత్రి కొడాలి నాని స్పందించారు. కొడాలి నాని మాట్లాడుతూ.. నన్నెవరూ ఏమీ చేయలేరు అనుకుంటున్న చంద్రబాబు అహంకారానికి కోర్టు తీర్పు చెంపపెట్టు లాంటిదని ఈరోజు అన్న ఎన్టీఆర్ గారి ఆత్మకు శాంతి కలుగుతుందని ప్రపంచంలోని ఎన్టీఆర్ విగ్రహాల నుండి ఆనందభాష్పాలు వస్తున్నాయని అన్నారు. లక్షల మంది పిల్లల సొమ్మును పందికొక్కులా దోచుకుని చంద్రబాబు లోకేష్కు ధారాదత్తం చేశాడన్నారు. చంద్రబాబు తనలోని దొంగ స్కిల్స్ అన్నిటినీ ఉపయోగించి స్కిల్ డెవలప్మెంట్ సొమ్మును దోచుకున్నాడని చెబుతూ చంద్రబాబును జైలు ఈడ్చుకెళ్తున్న విషయాన్ని లోకేష్ తన రెడ్ బుక్‌లో రాసుకోవాలన్నారు.

# ఢిల్లీ డిక్లరేషన్ సక్సెస్



న్యూఢిల్లీ, సెప్టెంబర్ 10 : భారత్ ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన జీ20 శిఖరాగ్ర సమావేశాలు ఆదివారం విజయవంతంగా ముగిశాయి. సదస్సు నిర్వహణ, తీసుకున్న నిర్ణయాలపై సభ్య దేశాలన్నీ సంతృప్తి వ్యక్తం చేశాయి. సమావేశాల చివరిరోజు జీ20 తదుపరి అధ్యక్ష బాధ్యతలను బ్రెజిల్‌కు అందించిన ప్రధాని మోదీ.. ఒకే భూమి, ఒకే కుటుంబం, ఒకే భవిష్యత్తుకు సంబంధించిన రోడ్‌మ్యాప్‌పై జరుగుతున్న కృషికి జీ20 సదస్సు వేదిక కావటం సంతోషంగా ఉందన్నారు. ఐరాస సహా అంతర్జాతీయ సంస్థల్లో సంస్కరణల ఆవశ్యకతను ప్రధాని మోదీ మరోసారి జీ20 వేదిక నుంచి ప్రస్తావించారు. భారత్ అధ్యక్షతన జరిగిన జీ20 శిఖరాగ్ర సదస్సు అట్టహాసంగా ముగిసింది. ఈనెల 9, 10 తేదీల్లో రెండు రోజులపాటు జరిగిన ఈ సమావేశాల్లో ప్రపంచం ఎదుర్కొంటున్న ఎన్నో సవాళ్ల పరిష్కారం కోసం కలిసికట్టుగా పనిచేయాల్సిన ఆవశ్యకతను సభ్యదేశాలన్నీ అంగీకరించాయి. భారత్ అధ్యక్షతన జరిగిన సమావేశాల నిర్వహణ, తీసుకున్న నిర్ణయాలపై సభ్య దేశాలు పూర్తి సంతృప్తి వ్యక్తం చేశాయి. జీ20 డిక్లరేషన్‌పై సభ్యదేశాల నుంచి ఏకాభిప్రాయం సాధించటం ద్వారా భారత్ అతి పెద్ద విజయాన్ని అందుకుంది. జీ20 సమావేశాల ముగింపు సందర్భంగా తదుపరి జీ20 అధ్యక్ష బాధ్యతలను ప్రధాని మోదీ బ్రెజిల్కు అప్పగించారు. ఈ మేరకు గావెల్గా పేర్కొనే చిన్న సుత్తిని బ్రెజిల్ అధ్యక్షుడు లూలా డసిల్వాకు అందించారు. అనంతరం సదస్సు తీర్మానాలను ప్రధాని మోదీ ప్రకటించారు. ఒకే భూమి, ఒకే కుటుంబం, ఒకే భవిష్యత్తుకు సంబంధించిన రోడ్మ్యాప్పై జరుగుతున్న కృషికి జీ20 వేదిక కావటం ఎంతో సంతృప్తినిచ్చినట్లు.. ముగింపు ప్రసంగంలో ప్రధాని మోదీ తెలిపారు. పలు కీలకాంశాలపై కూడా జీ20 శిఖరాగ్ర సమావేశాల్లో చర్చించినట్లు చెప్పారు. ఈ సమావేశాల్లో తీసుకున్న నిర్ణయాలపై ప్రగతి వేగాన్ని సమీక్షించేందుకు నవంబర్ చివరలో జీ20 వర్చువల్ భేటీ ఏర్పాటు చేయనున్నట్లు ప్రధాని మోదీ ప్రకటించారు.

ప్రధాని నరేంద్రమోదీ.. ఐక్యరాజ్యసమితి సహా అంతర్జాతీయ సంస్థల్లో సంస్కరణల అంశాన్ని జీ20 సదస్సు వేదిక నుంచి మరోసారి లేవనెత్తారు. ఐరాసలో సభ్య దేశాల సంఖ్య పెరిగినా కూడా భద్రతా మండలిలోని శాశ్వతసభ్య దేశాల సంఖ్యలో మాత్రం మార్పు లేదన్నారు. జీ20 సదస్సులో వన్ ఫ్యూచర్ అంశంపై మాట్లాడిన ప్రధాని మోదీ.. ప్రపంచ వర్తమాన పరిస్థితులను అంతర్జాతీయ నూతన నిర్మాణం ప్రతిబింబించాలని సూచించారు. 51 సభ్య దేశాలతో ఐరాస ఏర్పాటైనప్పుడు ప్రపంచం భిన్నంగా ఉండేదని, ఇప్పుడు ఆ సంఖ్య దాదాపు 2వందలకు చేరిన విషయాన్ని ప్రస్తావించారు. ఎవరైనా సమయానికి అనుకూలంగా మారకపోతే.. వారు తమ ప్రాముఖ్యతను కోల్పోవటం సహజమని ప్రధాని మోదీ గుర్తుచేశారు.

వర్తమాన, భవిష్యత్తు ప్రపంచంపై ప్రభావం చూపే బర్నింగ్ అంశాల్లో సైబర్ సెక్యూరిటీ, క్రిప్టో కరెన్సీ ఒకటని ప్రధాని మోదీ అన్నారు. క్రిప్టో కరెన్సీ సామాజిక క్రమానికి, ద్రవ్య, ఆర్థిక స్థిరత్వానికి కొత్త అంశమని, దాన్ని నియంత్రించేందుకు ప్రపంచస్థాయి ప్రమాణాలు ఆవశ్యకతను గుర్తు చేశారు. టెర్రర్ ఫండింగ్‌కు సైబర్ స్పేస్ సరికొత్త వనరుగా మారిందని, దాన్నుంచి రక్షణ పొందేందుకు ప్రపంచ సహకారం, ఫ్రేమ్‌వర్క్ తప్పనిసరి అని గుర్తు చేశారు. ప్రతి దేశ భద్రతకు, శ్రేయస్సుకు ఇది చాలా ముఖ్యమైన అంశమని ప్రధాని మోదీ తెలిపారు.

### శిఖరాగ్ర సదస్సుపై అన్ని దేశాలు సంతృప్తి

ఢిల్లీలో జరిగిన 18వ జీ20 దేశాధినేతల శిఖరాగ్ర సదస్సుపై అన్ని దేశాలు సంతృప్తి వ్యక్తం చేశాయి. ఉక్రెయిన్ అంశంపై భిన్న వైఖరులు కలిగి ఉన్న అమెరికా, రష్యా కూడా సదస్సు నిర్వహణ అద్భుతంగా జరిగిందని తెలిపాయి. జీ20లోని ప్రధాన భావన అయిన ఒకే భూమి, ఒకే కుటుంబం, ఒకే భవిష్యత్తుకు.. ఈ భాగస్వామ్యం కట్టుబడి ఉందని బైడెన్ అన్నారు. ప్రధాని మోదీకి ధన్యవాదాలు తెలిపిన బైడెన్.. స్థిర, స్థితిస్థాపక మౌలిక సదుపాయాల నిర్మాణం, నాణ్యమైన మౌలిక సదుపాయాలకు పెట్టుబడులు, మెరుగైన భవిష్యత్తు సృష్టించే విజన్‌కు కట్టుబడి ఉన్నట్లు చెప్పారు.

జీ20కి అధ్యక్షత వహించిన భారత్.. ప్రపంచ ఐక్యత కోసం తనవంతు కృషి చేసిందని ఫ్రాన్స్ అధ్యక్షుడు ఎమ్మాన్యుయేల్ మేక్రాన్ అన్నారు. ఇందుకు ప్రధాని మోదీకి ధన్యవాదాలు తెలుపుతున్నానన్న మేక్రాన్.. భారతదేశం తన సూత్రాలకు కట్టుబడి ఉక్రెయ్ని రష్యా దురాక్రమణ సమయంలో శాంతి సందేశాలు అందించేందుకు ప్రయత్నించిందని తెలిపారు.

> మీరందరూ అనేక అంశాలు ప్రస్తావించారు. సలహాలు ఇచ్చారు. ఇంకా చాలా ప్రతిపాదనలు పెట్టారు.సభ్యదేశాల నుంచి వచ్చిన సలహాలపై దృష్టి సారించి, వాటి ప్రగతిలో వేగం ఎలా తేవచ్చో చూడాల్సిన బాధ్యత మాపై ఉంది. నవంబర్ చివరలో జీ20 వర్చువల్ భేటీ ఏర్పాటు చేయటానికి ప్రతిపాదిస్తున్నా. ఈ సదస్సులోని అంశాలపై సమీక్షించవచ్చు. అందులో మీరందరూ కలుస్తారని ఆశిస్తున్నా. ఒక భూమి, ఒక కుటుంబం, ఒక భవిష్యత్తు రోడ్‌మ్యాప్ సుఖాంతం కావాలి. ప్రపంచవ్యాప్తంగా ఆశ, శాంతి పరిఢవిల్లాలి.
> – నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి

అటు.. రష్యా అధ్యక్షుడు పుతిన్‌కు ప్రతినిధిగా వచ్చిన ఆ దేశ విదేశాంగమంత్రి సెర్గీ లావ్రోవ్.. భారత్ అధ్యక్షతను కొనియాడారు. చరిత్రలో తొలిసారి జీ20 దేశాలను భారత్ నేతృత్వం నిజంగా ఏకీకృతం చేసిందని ప్రశంసించారు. డిక్లరేషన్లో రష్యా-ఉక్రెయన్ పేరాగ్రాఫ్‌ను మిగిలిన భాగం నుంచి విడదీయలేమన్న ఆయన.. దీనికి పశ్చిమదేశాలు అంగీకరిస్తాయని ఊహించలేదన్నారు. భారత్ అధ్యక్షతన అన్ని దేశాలు సంయుక్త ప్రకటనను అంగీకరించడమనేది.. నిజంగా అర్థవంతమైన విజయమని జపాన్ ప్రధాని ఫుమియో కిషిదా అన్నారు.

## చౌడేపల్లి మండలంలో పెద్దిరెడ్డి పర్యటన



సోమల, సెప్టెంబర్ 10, మనం న్యూస్: పుంగనూరు నియోజకవర్గం చౌడేపల్లి మండలం లో నిర్వహించిన పలు కార్యక్రమాలకు వైకాపా రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి హాజరయ్యారు.మొదట పందిళ్ళ పల్లె లో వరసిద్ధి వినాయక స్వామి ఆలయం నిర్మించి 25 ఏళ్లు పూర్తి అయిన సందర్భంగా నిర్వహించిన మహా కుంభాభిషేకం కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్షత్రియ సంఘం ఆధ్వర్యంలో పెదిద్దరెడ్డికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. మహా మంగళహారతి పూజలలో పాల్గొన్నారు. జడ్పీటిసి దామోదర్ రాజు, పవన్ రాజు ఆధ్వర్యంలో ఆలయ సాంప్రదాయం ప్రకారం తీర్థ ప్రసాదాలు అందజేశారు. అర్చకులు రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుటుంబానికి వరసిద్ధి వినాయక స్వామి ఆశీస్సులు మెండుగా ఉండాలని అర్చనలు చేశారు.అనంతరం నియోజకవర్గంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే చౌడేపల్లి రాజనాల బండ ఆంజనేయస్వామి తిరుణాలకు ఆయన హాజరయ్యారు. ఆలయం వద్ద స్థానిక వైకాపా నాయకులు ఘన స్వాగతం పలికారు. స్వామివారి దర్శనానంతరం చేసుకున్నారు. అర్చకులు తీర్థప్రసాదాలు అందజేసి దీవించారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీపీ గాజుల రామ్మూర్తి వైస్ ఎంపీపీలు సుధాకర్ రెడ్డి, నరసింహారెడ్డి యాదవ్ ప్రభుత్వ వైద్యశాల కమిటీ అధ్యక్షులు కళ్యాణ్ భరత్ సోమల మల్లికార్జున రెడ్డి సోమల మండల సచివాలయ కన్వీనర్ మంజునాథ్ సదుం రామయ్య అధిక సంఖ్యలో వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన



బంగారుపాలెం, సెప్టెంబర్ 10, మనం న్యూస్ : స్థానిక చంగల్ రాయుడు నాయుడు చిల్డ్రన్స్ పార్కులో యన్ పీ. చంగల్ రాయ నాయుడు ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది అని ట్రస్ట్ చైర్మన్ చిత్తూరు మాజీ ఎమ్మెల్యే యన్‌పీ. వెంకటేశ్వర చౌదరి అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వైద్య శిబిరానికి 102 మంది హాజరవ్వగా కంటి పరీక్షలు చేయించుకోగా వారిలో 35 మందికి ఆపరేషన్ అవసరమని గుర్తించినట్లు ఆయన తెలిపారు. ఆపరేషన్ ఎంపికైన వారిని తిరుపతిలోని శ్రీ అరవింద వెంకటేశ్వర కంటి ఆసుపత్రికి తీసుకెళ్లి ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయించి నున్నట్లు తెలిపారు ఈ శిబిరానికి మండల వాసులే కాక చిత్తూరు పలమనేరు తవణంపల్లి ఐరాల యాదమరి మండలాల నుంచి ప్రజలు తరలివచ్చారు ఈ కార్యక్రమంలో. ఎన్నారై. యన్ పీ. వినయ్ యన్ పీ. ప్రసుమ. యన్‌పీ .ధరణి నాయుడు. బీసీ రవీందర్ నాయుడు. జగదీశ్వర్ నాయుడు. అభి. డాక్టర్ శ్రీ అనుజ తదితరులు పాల్గొన్నారు.

## జనసేన నాయకులు అరెస్ట్



తిరుపతి, సెప్టెంబర్ 10, మనం న్యూస్: శనివారం హైదరాబాదు నుంచి విజయవాడకు వస్తున్న జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పై పోలీసులు వ్యవహరించిన తీరును ఖండిస్తూ.. తిరుపతి జనసేన పార్టీ ఇంచార్జ్ కిరణ్ రాయల్ చలో విజయవాడకు పిలుపునిచ్చారు. ఆదివారం తిరుపతిలో పోలీసులు కిరణ్ రాయల్, రాజారెడ్డి, బాబ్జీ, మధు బాబు, రాజేష్ ఆచారి, పార్థు, హేమంత్, రమేష్, నాగరాజు, లక్ష్మి, లావణ్య, దుర్గాదేవి, చందన, కిషోర్, మనోజ్, షరీఫ్, లోహిత్, నాగరాజు రాయల్,పురుషోత్తం, సాయికుమార్, నవీన్, సుబ్బు యాదవ్, లోకేష్ మరియు ముఖ్య నేతలను అరెస్టు చేసి ఎం.ఆర్ పల్లి పోలీస్ స్టేషన్ కు తరలించి వారిని నిర్బంధించారు..ఈ సందర్భంగా కిరణ్ రాయల్, మాట్లాడుతూ మా అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ను అడ్డుకుంటే చూస్తూ జనసైనికులము ఊరుకోమని, మంగళగిరిలో మా పార్టీ కార్యాలయంలో పీ.ఏ.సీ సమావేశానికి విచ్చేస్తున్న మా అధినేత పవన్ కళ్యాణ్ ని పోలీసులు అడ్డుకున్న తీరును తీవ్రంగా ఖండిస్తున్నామని, ప్రతిపక్షాలపై అధికార పార్టీ చేస్తున్న ఆగడాలను నిరసిస్తూ చలో విజయవాడ కు పిలుపునిస్తే మమ్మల్ని అక్రమంగా అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్లో నిర్బంధించటం ఏంటని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.

## నేడు ఎంపీ జన్మదిన వేడుకలు

సోమల, సెప్టెంబర్ 10, మనం న్యూస్: చౌడేపల్లి మండల కేంద్రంలో రాజంపేట ఎంపీ, లోక్సభ ప్యానల్ స్పీకర్ పీవీ మిథున్ రెడ్డి జన్మదిన వేడుకలను సోమవారం ఉదయం 8 గంటలకు ఘనంగా నిర్వహిస్తున్నట్లు యువనేత మిద్దింటి కిషోర్ తెలిపారు. ఆయన వివరాల మేరకు చౌడేపల్లి బస్టాండ్‌లో అన్నదానం కార్యక్రమం, వివిధ దేవాలయాలలో విశేష పూజల నిర్వహించడం జరిగుతుందని అన్నారు. పెద్దిరెడ్డి కుటుంబ అభిమానులకు మరియు వైఎస్సార్సీపీ నాయకులకు కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికిముఖ్య అతిథులుగా చిత్తూరు ఎంపీ రెడ్డప్ప, వైఎస్ ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి గారి పెద్దిరెడ్డి గారు పాల్గొంటారని ఆయన పేర్కొన్నారు. అలాగే సోమల బస్టాండ్ వద్ద సింగల్ విండో అధ్యక్షుడు డాక్టర్ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఎంపీ మిథున్ రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్నట్లు మండల పార్టీ అధ్యక్షులు గంగాధరం రాయల్ ఒక ప్రకటనలో తెలిపారు.

# శాసనాల ద్వారా శ్రీవారి వైభవాన్ని చాటిన శ్రీ సాధు సుబ్రహ్మణ్యశాస్త్రి

- టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి
- 42వ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులు



తిరుపతి(టీటీడీ), సెప్టెంబర్ 10, మనం న్యూస్: తిరుమల శ్రీవారి ఆలయంలోని శాసనాలను అనువదించి ఆలయ చరిత్రను, శ్రీ వేంకటేశ్వరస్వామివారి వైభవాన్ని విశ్వవ్యాప్తం చేసిన మహనీయుడు శ్రీ సాధు సుబ్రహ్మణ్యశాస్త్రి అని టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర రెడ్డి అన్నారు. శ్రీవారి ఆలయం ఉన్నంతవరకు ఆయన చిరంజీవిగా నిలుస్తారన్నారు. తిరుపతి అన్నమాచార్య కళామందిరంలో ఆదివారం జరిగిన శ్రీ సాధు సుబ్రహట్మణ్య శాస్త్రి 42వ వర్ధంతి సభకు చైర్మన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చైర్మన్ కరుణాకర రెడ్డి ఉపన్యసిస్తూ, టీటీడీలో చిన్న స్థాయి ఉద్యోగిగా ఉంటూ వెయ్యికి పైగా శాసనాలను వెలికితీసి పరిష్కరించిన గొప్ప వ్యక్తి శ్రీ సుబ్రహ్మణ్య శాస్త్రి అని చెప్పారు. అన్నమయ్య రచించిన 32 వేల సంకీర్తనల్లో 12 వేల సంకీర్తనలు మాత్రమే అందుబాటులో ఉన్నాయని చెప్పారు. ఇందులో అధిక భాగం సంకీర్తనలను శ్రీ శాస్త్రి పరిష్కరించి సమాజానికి అందించినట్లు ఆయన వివరించారు.



అలాంటి మహానుభావునితో పాఠశాల చదివే రోజుల్లోనే పరిచయం కావడం తన అదృష్టమని ఆయన తెలిపారు. తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి అమూల్యమైన సేవలందించిన శ్రీ సాధు సుబ్రహ్మణ్య శాస్త్రి, శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రి, శ్రీ రాళ్ళ పల్లి అనంత కృష్ణ శర్మ విగ్రహాలు ప్రతిష్ఠించాలనే ఆలోచన శ్రీ వేంకటేశ్వర స్వామి వారే తనకు కల్పించా టరన్నారు. ఇలాంటి మహానుభావుల జీవితాలను, వారు చేసిన కృషిని విద్యార్థులు తప్పని సరిగా తెలుసుకోవాలని చైర్మన్ పిలుపు నిచ్చారు. వీరి సేవలు తెలుసుకుని సమాజానికి ఉపయోగపడే వారిలా మారితేనే చదువుకు సార్థకత లభిస్తుందని ఆయన చెప్పారు. సాధు సుబ్రమణ్య శాస్త్రి వెలికి తీసి పరిష్కరించిన శాసనాల పుస్తకాలను పిల్లలు, పెద్దలు కూడా చదవాలని పిలుపునిచ్చారు. ఆచార్య శ్రీ రామ సూర్యనారాయణ శ్రీ సాధు సుబ్రహ్మణ్య శాస్త్రి యోగ దానం అనే అంశంపై, ప్రముఖ శాసన పరిశోధకులు ఆచార్య శ్రీ కృష్ణారెడ్డి శ్రీ సాధు సుబ్రహ్మణ్య శాస్త్రి పరిశోధన దీక్ష అనే అంశంపై ఉపన్యసించారు. అంతకుముందుశ్రీ సాధు సుబ్రహ్మణ్యశాస్త్రి 42వ వర్ధంతి సందర్భంగా తిరుపతిలోని శ్వేత భవనం ఎదురుగా గల ఆయన విగ్రహానికి చైర్మన్ కరుణాకర రెడ్డి పుష్పాంజలి ఘటించారు.- గౌరి పెద్ది రామసుబ్బ శర్మ విగ్రహావిష్కరణ ఎస్వీ ఓరియంటల్ కళాశాల ప్రాంగణంలో ఏర్పాటుచేసిన గౌరి పెద్ది రామసుబ్బశర్మ విగ్రహాన్ని చైర్మన్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జేఈవో శ్రీమతి సదా భార్గవి, శాస్త్రి కూతురు శ్రీమతి గిరిజ, మనుమడు,జడ్జి మూర్తి,శ్వేత సంచాలకులు శ్రీమతి ప్రశాంతి,అన్నమాచార్య ప్రాజెక్ట్ సంచాలకులు విభీషణ శర్మ పాల్గొన్నారు.

# సీఐడీ కాదది

- జేపీయస్ జగన్ ప్రైవేట్ సైన్యం !
- నేడు విజయవాడలో సీపీఐ ఆధ్వర్యంలో అఖిల పక్ష పార్టీల రౌండ్ టేబుల్ సమావేశం
- పిచ్చి పరాకాష్టకు చేరినప్పుడే ఈ దుశ్చర్యలు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ తీవ్ర విమర్శ




తిరుపతి, సెప్టెంబర్ 10, మనం న్యూస్: సాక్షాత్తు రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, జడ్ ప్లస్ భద్రత కలిగిన వ్యక్తిని అదుపులోకి తీసుకున్న పరిస్థితులను పరిగణలోకి తీసుకుంటే రాష్ట్ర విచారణ సంస్థగా ఉండాల్సిన సీఐడీ పోలీసు విభాగం పూర్తిగా జగన్ ప్రైవేట్ సైన్యంగా మారిందా....? అనే అనుమానం కలుగుతుందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ వ్యాఖ్యానించారు. ఆదివారం ఉదయం ఆయన తిరుపతిలోని సీపీఐ జిల్లా కార్యాలయంలో ఆ పార్టీ రాష్ట్ర నేతలు హరినాథ్ రెడ్డి, రామానాయుడు తదితరులతో కలసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ ఇటీవల తాము రాష్ట్ర కౌన్సిల్ సమావేశం పూర్తి చేసుకున్న దరిమిలా రాష్ట్రంలో సాగుతున్న నియంత పాలనా పోకడలు, ప్రజా కంటక విధానాలపై మరింత ఉధృతంగా పోరాటాలు చేసేందుకు సమాయత్తం అవుతున్నామని వెల్లడించారు. నియంత పోకడల్లో భాగంగా ఉమ్మడి కర్నూలు జిల్లాలో చోటు చేసుకున్న రాజకీయ నేతల అరెస్టుల విషయాలు నిదర్శనాలు అన్నారు. అదే కడప జిల్లాలో ఎంపీ, జగన్ రెడ్డి తమ్ముడైన అవినాష్ రెడ్డిని అరెస్టు చేసేందుకు వచ్చిన కేంద్ర విచారణ సంస్థ అయిన సీబీఐ కీ రాష్ట్ర పోలీసు యంత్రాంగం సహకరించక, లా అండ్ ఆర్డర్ సాకుతో డ్రామాలు ఆడిన తీరును ప్రజలు మరువలేదన్నారు. కర్నూలు జిల్లాలో ఒక మాజీ ముఖ్యమంత్రి, కేంద్ర సంస్థల భద్రత కలిగిన చంద్రబాబు నాయుడు విషయంలో రాష్ట్ర పోలీసు విభాగాలు వ్యవహరించిన పక్షపాత ధోరణితో రాష్ట్రంలో రాజ్యాంగం ఉందా...? అని రామకృష్ణ ప్రశ్నించారు. అంటే ప్రజలు పొరబాటున అధికారం ఇస్తే అడుగడుగునా దుర్వినియోగ పద్ధతులు అనుసరిస్తూ.ప్రశ్నించే పార్టీల గొంతుకలను అనగదొక్కుతారా అని నిలదీశారు. పాలనలోని తప్పులను ఎత్తి చూపితే మీడియా, పారిశ్రామిక వేత్తలు, పార్టీల నేతలను బ్లాక్ మెయిల్ బెదిరింపులకు గురి చేయడం జగన్ రెడ్డికి తగదని హితవు పలికారు. లోకేష్ పాదయాత్ర చేస్తే రాక్షసంగా అడ్డుకునే కుట్రలు చేస్తున్న జగన్ రెడ్డిని కూడా 2019కి ముందు ఇలాగే చేసి ఉంటే పాదయాత్ర చేసి ఉండేనా...అని ప్రశ్నించారు. ఇంగితం లేకుండా పాలన సాగిస్తున్న జగన్ రెడ్డికి ప్రజలే తగిన బుద్ధి చెబుతారని రామకృష్ణ జోస్యం చెప్పారు. పోలీసు అధికారులు, సిబ్బందిలో కొందరి వింత విధానాలు చూస్తుంటే రక్షణ విభాగాల పరువును తీస్తున్నారని మండిపడ్డారు. జగన్ రెడ్డి నిజమైన నాయకుడే అయి ఉంటే విదేశాలకు పోయి ఇలా కక్షసాధింపు చర్యలకు ఉసిగొల్పరని వ్యాఖ్యానించారు. చంద్రబాబును కలిసి సంఘీభావం చెప్పేందుకు వస్తున్న మరో విపక్ష నేత అయిన పవన్ కళ్యాణ్ ను పోలీసులు పైశాచికంగా అడ్డుకోవడం దుర్మార్గం అన్నారు. తమ సీపీఐ కూడా సోమవారం(నేడు) చంద్రబాబుకు సంఘీభావం తెలుపుతాము అని రామకృష్ణ వెల్లడించారు. ఎన్నో కేసుల్లో ముద్దాయిగా ఉన్న జగన్ రెడ్డికి మిగిలిన అందరూ కూడా ముద్దాయిలుగా మారాలన్న పిచ్చి తప్ప మరొకటి కాదని విమర్శించారు. అందుకే అన్ని కార్మిక, ఉద్యోగ సంఘాలు, ప్రజా పోరాట సంస్థలు, మేధావులను కలుపుకుని ఇకపై నిరంతర. పోరాటాలు ఉధృతం చేస్తామని అన్నారు. ఈ మీడియా సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి పి మురళి, జిల్లా చిన్నం పెంచలయ్య, కె రాధాకృష్ణ , నగర కార్యదర్శి జె విశ్వనాథ్, ఎ ఐ ఎస్ ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె శివా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ ప్రభుత్వం కక్షతోనే నారా చంద్రబాబునాయుడు అరెస్టు

- అరెస్టు ప్రజాస్వామ్యంకు విరుద్ధం
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ నాగరాజు విమర్శ



చిత్తూరు, సెప్టెంబర్ 10, మనం న్యూస్ : రాష్ట్రంలోని వైఎస్ఆర్సిపి ప్రభుత్వం రాజకీయ కక్షతోనేమాజీ ముఖ్యమంత్రి ,ప్రతిపక్ష నాయకుడు, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు అ రెస్టును ఖండించిన భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ చిత్తూరు జిల్లా కా ర్యదర్శి ఎస్. నాగరాజుఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని పరిరక్షిం చాల్సిన బాధ్యత అన్ని రాజకీయ పార్టీలకు ఉందన్నారు. ఎందుకంటే ఏ రాజకీయ పార్టీ అయినా అధికారంలో ఉన్న పార్టీ పైన ప్రభుత్వం పైన వారి చేస్తున్నటువంటి ప్రజా వ్యతిరేక విధానాల పైన ప్రజలకు తెలియ జేసి హక్కు,విమర్శించే హక్కు భారత రాజ్యాంగం ప్రకారం ప్రజాస్వామ్య దేశంలో అందరికి ఉందన్నారు. ప్రభుత్వ విధానాలను ప్రజల్లో ఎండ కట్ట డానికి అనేక రూపాల్లో ఉద్యమాలు, ఆందోళన కార్యక్రమాలు చేపడుతు న్న ప్రతిపక్ష పార్టీలకు సంబంధించిన నాయకులను, కార్యకర్తలను, ప్రజా సంఘాల నాయకులను అధికార పార్టీ పోలీసులు చేత కక్షపూరితంగా ప్ర తిపక్ష పార్టీల నాయకుల పైన ,కార్యకర్తలు పైన పోలీస్ కేసులు పెట్టి భయ భ్రాంతులకు గురి చేయడం సరైన పద్ధతి కాదన్నారు. ఇది ప్రజాస్వామ్యానికి విరుద్ధం అన్నారు. 14 సంవత్సరాలుగా రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పని చేసిన మాజీ ముఖ్యమంత్రి, ప్రతిపక్ష నాయకుడు, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ని ప్రభుత్వం కక్షపూరితంగా అక్రమంగా అరెస్ట్ చేయడానికి భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ చి త్తూరు జిల్లా కార్యదర్శి ఎస్ .నాగరాజు ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. రాష్ట్రంలో ప్రజా సౌమ్యాన్ని పరిరక్షించుకోవడానికి అన్ని రాజకీయ పార్టీలు కలిసి ఐక్యంగా ఉద్యమించవలసిన అవసరం ఆవశ్యకత ఉందని తెలిపారు. వైసీపీ పార్టీ ప్రభుత్వం ప్రతిపక్ష పార్టీల నాయకులను అణచివేయడానికి తప్ప వేరే కాదని ఎద్దేవ చేశారు.

## ఘనంగా సాయిబాబా 16 వ వార్షికోత్సవం

బంగారు పాల్యం, సెప్టెంబర్ 10, మనం న్యూస్ : బంగారుపాలెం మండలంలోని సాయిబాబా 16వ వార్షికోత్సవం ఘన ముగా నిర్వహిస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ సందర్భంగా సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు అభిషేకలు నిర్వహించారు. సాయిబాబా ఆలయంలో వీధుల్లో మహిళా భక్తులు సాయిబాబాకు ప్రత్యేక పూజలుతో పాటు మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం బెంగళూరు చెన్నై జాతీయ రహదారి మీదగా సాయిబాబా ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. మేడ తాళాలతో జాతీయ రహదారి మీదగా సాయిబాబా విగ్రహాన్ని ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు భక్తులు పాల్గొన్నారు.




## వడ్డెర సంక్షేమ సంఘం చిత్తూరు జిల్లా కమిటీ జిల్లా కార్యాలయం ఏర్పాటు



చిత్తూరు, సెప్టెంబర్ 10, మనం న్యూస్ : వడ్డెర సంక్షేమ సంఘం చిత్తూరు జిల్లా కమిటీనీ ఎంపిక చేయడము జిల్లా కార్యాలయం ఏర్పాటు చేశామని జిల్లా అధ్యక్ష కార్యదర్శులు తెలిపారు. చిత్తూరు జిల్లా వడ్డెర సంఘం అధ్యక్షులుగా డీవీఎస్ మనీనీ రాష్ట్ర వడ్డెర సంఘం ప్రధాన కార్యదర్శి పులివెందుల మున్సిపల్ చైర్మన్ వల్లపు వరప్రసాద్, రాష్ట్ర అధ్యక్షులు తన్నీరు ఆంజనేయులు నియమించారు. ఆదివారం ఉదయం చిత్తూరు నగరంలోని గిరింపేట గాయత్రీ నగర్ లో వడ్డెర సంక్షేమ సంఘం చిత్తూరు జిల్లా నూతన కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా నూతన కార్యవరాన్ని ఎన్నుకున్నామని, జిల్లా ప్రధాన కార్యదర్శిగా రెడ్డప్ప కోశాదికారిగా గుర్రప్ప వర్కింగ్ ప్రెసిడెంట్ గా చంద్రగిరి చక్రవర్తి, జిల్లా అధికార ప్రతినిధిగా మునప్ప యువత అధ్యక్షుడు చిరంజీవి, జిల్లా మహిళా అధ్యక్షురాలిగా కుమారీ ని నియమించినట్లు తెలిపారు. వడ్డెర జాతి అత్యధికంగా వెనుకబడి ఉందని, వడ్డరులకు ఎక్కడ ఏ సమస్య వచ్చినా సంఘం అండగా నిలబడుతుందని తెలిపారు. ప్రభుత్వం నుండి అన్ని సంక్షేమ పథకాలు అందేలా సంఘం కృషి చేస్తుందన్నారు. జిల్లా నూతన అధ్యక్షుడు డీవీఎస్ మనీ మాట్లాడుతూ 20 సంవత్సరాలుగా పోరాటం చేసి తొలిసారి జిల్లాలో నూతన కార్యాలయాన్ని ప్రారంభించామన్నారు. వడ్డెర సంఘం కోసం భవన నిర్మాణాన్ని చేపట్టడం, వడ్డెరలను ఎస్టీ జాబితాలో చేర్చాలన్న డిమాండ్ తో పోరాటాన్ని కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు వల్లపు కృష్ణారావు, రాష్ట్ర అధికార ప్రతినిధి చిత్తూరు జిల్లా గౌరవ అధ్యక్షులు మల్ల కుప్పం శేఖర్, చిత్తూరు జిల్లా డైరెక్టర్లు మొగిలేశ్వర్, మనోరన్న, పెద్దన్న, జిల్లా నూతనంగా ఎన్నికైన ప్రధాన కార్యదర్శి రెడ్డప్ప, చిత్తూరు కోశాధికారి టిగుప్ప, వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రగిరి చక్రవర్తి పాల్గొన్నారు.

## నేడు శ్రీవారి ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం



తిరుమల,సెప్టెంబర్ 10, మనం న్యూస్ : తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో సెప్టెంబరు 18 నుండి 26వ తేదీ వరకు సాలకట్ల బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని సెప్టెంబరు 12వ తేదీ మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం జరుగనుంది. సాధారణంగా సంవత్సరంలో నాలుగుసార్లు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీ. ఉగాది, ఆణివార ఆస్థానం, బ్రహ్మోత్సవం, వైకుంఠ ఏకాదశి పర్వదినాల ముందు మంగళవారం ఆలయ శుద్ధి కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. సెప్టెంబరు 12న ఉదయం 6 నుండి 11 గంటల వరకు ఈ ఆలయ శుద్ధి కార్యక్రమాన్ని అర్చకులు ఆగమోక్తంగా నిర్వహిస్తారు. ఆలయంలోని ఆనందనిలయం మొదలుకొని బంగారువాకిలి వరకు, శ్రీవారి ఆలయం లోపల ఉప దేవాలయాలు, ఆలయ ప్రాంగణం, గోడలు, పైకప్పు, పూజాసామగ్రి తదితర వస్తువులను నీటితో శుభ్రంగా కడుగుతారు. ఈ సమయంలో స్వామివారి మూలవిరాట్టును వస్త్రంతో పూర్తిగా కప్పుతారు. శుద్ధి అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచిలి గడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్ర పరిమళ జలాన్ని ఆలయమంతటా ప్రోక్షణం చేస్తారు. అనంతరం స్వామివారి మూలవిరాట్టుకు కప్పిన వస్త్రాన్ని తొలగించి ప్రత్యేక పూజ, నైవేద్యం కార్యక్రమాలను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహిస్తారు. మధ్యాహ్నం 12 గంటల తరువాత భక్తులను దర్శనానికి అనుమతిస్తారు. ఈ కారణంగా మంగళవారం నిర్వహించే అష్టదళపాదపద్మారాధన సేవను టీటీడీ రద్దు చేసింది.

# విశ్వవిద్యాలయాలే దేశ ప్రగతికి ప్రతీక

- ఎస్ఎఫ్ఐ జాతీయ అధ్యక్షులు వి.పి.సాను




తిరుపతి, సెప్టెంబర్ 10, మనం న్యూస్: దేశ ప్రగతికి నమూనాలు మన విశ్వవిద్యాలయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర యూనివర్శిటీల కన్వెన్షన్‌కి ముఖ్య అతిథిగా హాజరైన జాతీయ అధ్యక్షులు వి.పి. సాను పేర్కొన్నారు. దేశంలోని విశ్వవిద్యాలయాల్లో పరిశోధన చేస్తున్న విద్యార్థులకి అనేక రకాలైన ఫెలోషిప్ లను ఎత్తివేసి విశ్వవిద్యాలయాలను కేంద్ర ప్రభుత్వం తిరోగమనం వైపు తీసుకొని వెళుతున్నాదని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం విద్యారంగ పరిస్థితులపై చర్చించకుండా దేశం పేరు పై రగడ సృష్టించి చరిత్రకారులు చెపుతున్న వాస్తవాలు కాకుండా తాము చెప్పినదే వాస్తవంగా కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో వున్న సంస్థల ద్వారా చెప్పిస్తూ దాని రాజకీయ ప్రయోజనం పొందడానికి ప్రయత్నం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కరోనా లాంటి విపత్కర పరిస్థితులను ఉపయోగించుకుని కేంద్ర ప్రభుత్వం విశ్వవిద్యాలయాల స్వయంప్రతిపత్తి ని హరించే విధంగా నూతన జాతీయ విద్యా విధానం తీసుకొని వచ్చి ప్రభుత్వ యూనివర్శిటీలలో అధ్యాపక పోస్టులను రేషనలైజేషన్ చేస్తున్నారని అందులో భాగంగానే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా వివిధ విశ్వవిద్యాలయాల్లో అనేక రకాలైన కోర్సులను ఇతర కోర్సులులో విలీనం చేయడం లేదా డిస్టెన్స్ ఎడ్యుకేషన్‌లోకి ఆ కోర్సులను మార్పు చేయడం విశ్వవిద్యాలయాల ప్రగతికి గొడ్డలిపెట్టు వంటిదని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రంలో యూనివర్శిటీ అధ్యాపక పోస్టుల రేషనలైజేషన్ ఉత్తర్వులను రద్దు చేసే విధంగా ఈ కన్వెన్షన్ ద్వారా భవిష్యత్తు కార్యాచరణకు ఆయా యూనివర్శిటీల నాయకత్వం కృషి చేయాలని పిలుపునిచ్చారు. యూనివర్శిటీ లకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇస్తున్న నిధులు అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది నెలవారీ జీతాలకు కూడా చాలకపోవడంతో దేశ వ్యాప్తంగా రెగ్యులర్ సీట్లు తో పాటు సెల్ఫ్ సపోర్టింగ్ సీట్లు తీసుకొని వచ్చి ప్రభుత్వ యూనివర్శిటీలలో ఉన్నత విద్యను అంగట్లో సరుకులాగ అమ్మేందుకు నూతన జాతీయ విద్యా విధానం అవకాశం కల్పిస్తే, దేశంలోనే అగ్రభాగాన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ విద్యా వ్యాపారం లాభసాటిగా సాగిస్తున్నదని ఇది అత్యంత దుర్మార్గమైన చర్యగా అభివర్ణించారు. దేశ వ్యాప్తంగా విశ్వవిద్యాలయాల సమస్యలపై కార్యాచరణకు కేరళ వేదిక సెప్టెంబర్ 25,26, 27 తేదీలలో దేశ వ్యాప్తంగా విశ్వవిద్యాలయాల విద్యార్థుల కన్వెన్షన్ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కన్వెన్షన్‌లో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు ప్రసన్న కుమార్, కార్యదర్శి అశోక్, రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ మాధవ్, కిరణ్, జిల్లా నాయకులు రవి, అక్బర్, అశోక్,ఎం.ఆర్. నాయక్, పృథ్వి, సునీల్ వివిధ యూనివర్శిటీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఎస్.వి అలర్జీ అండ్ చెస్ట్ హాస్పిటల్‌ను ప్రారంభించిన మంత్రి పెద్దిరెడ్డి

- అతిధులుగా టిటిడి చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి, నగర పాలకసంస్థ మేయర్ డాక్టర్ శిరీష.ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం, సత్యవేడు ఎమ్మెల్యే ఆదిమూలం, ఎంపీ గురుమూర్తిలు



తిరుపతి, సెప్టెంబర్ 10, మనం న్యూస్ : ఎస్.వి అలర్జీ అండ్ చెస్ట్ హాస్పిటల్‌కు ముఖ్యఅతిథిగా మంత్రి పెద్దిరెడ్డి , అతిథులుగా టిటిడి చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి మేయర్ డాక్టర్ శిరీష లు పాల్గొని ప్రారంభించారు. ఆదివారంస్థానిక డిబిఆర్ రోడ్డు, కొర్లగుంట,మారుతి నగర్ సమీపంలోని డాక్టర్ హరినాథ్ ఈ ఎన్‌టి ఆసుపత్రి ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన ఎస్‌వి అలర్జీ అండ్ చెస్ట్ హాస్పిటల్ ను ఆదివారం ఘనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని హాస్పిటల్ ను ప్రారంభించగా, టిటిడి చైర్మన్ తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి ఐసీయూ ప్రారంభించారు. అదేవిధంగా ఎంపీ గురుమూర్తి, ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం, సత్యవేడు ఎమ్మెల్యే ఆదిమూలం,నగర మేయర్ డాక్టర్ శిరీష,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీహరి,మాజీ టిటిడి బోర్డు సభ్యులు పోకల అశోక్ కుమార్ వివిధ విభాగాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి పెద్దిరెడ్డి మాట్లాడుతూ మెడికల్ హబ్ గా అభివృద్ధి చెందుతున్న తిరుపతిలో అదునాతన వసతులతో ఎస్.వి అలెర్జీ అండ్ చెస్ట్ హాస్పిటల్ ను అందుబాటులోకి తీసుకురావడం శుభ పరిణామం అన్నారు. ఊపిరితిత్తుల వైద్య సేవలు అందించడంలో ఎంతో నిష్ణాతులైన డాక్టర్ సుబ్బారావు కోవిడ్ సమయంలో చేసిన సేవలు మరువలేనివని ఆయన కొనియాడారు. అనంతరం ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా తిరుపతి పురప్రజలకు మెరుగైన పలమనాలజీ వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్ సుబ్బారావు నూతన ఆసుపత్రి ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు.ఆసుపత్రికి వచ్చే రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని ఆయన కోరారు.అనంతరం హాస్పిటల్, అధినేత,ప్రముఖ శ్వాసకోస వ్యాధి నిపుణులు డాక్టర్ సుబ్బారావు మాట్లాడుతూ తిరుపతి పుర ప్రజలకు మెరుగైన పలమనాలజీ వైద్య సేవలు అందించాలని ఉదేశంతో అదునాతన వసతులతో ఈ ఆసుపత్రిని ప్రారంభించడం జరిగిందన్నారు. తమ ఆసుపత్రిలో కంప్యూటరైజడ్ పిఎఫ్ టి,బ్రాంకోస్కోపి, ఐసీయూ, ఆర్ఐసియు, నాన్ ఇన్వెసివ్ వెంటిలేటర్, ప్లూరల్ ఎస్పిలేస్ అండ్ బయాప్సీ, ఇంటర్ కాస్టల్ ట్యూబ్ ఆపరేషన్, అల్ట్రా సౌండ్,సిటి స్కాన్ గైడెడ్ ఫ్యాంక్ లంగ్ లకు అధునాతన పరికరాలను అందుబాటులోకి తీసుకురా వడం జరిగిందన్నారు. అంతేకాక ఆస్తమా సిఓపిడి టీవీ న్యూమోనియాలంగ్ క్యాన్సర్ మొదలగు వ్యాధులకు ప్రత్యేక చికిత్స అందించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. వీటితోపాటు క్లినికల్ ల్యాబ్ ఎక్స్ రే ఈ సీజన్ కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కావున ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులను డాక్టర్ సుబ్బారావు దంపతులు దుశ్శాలతో సన్మానించి స్వామి వారి చిత్రపటాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్వి వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చంద్రశేఖరన్, రుయా సూపరింటెండెంట్ డాక్టర్ రవి ప్రభు, మేటర్నిటీ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పార్థసారధి రెడ్డి, ఈఎస్ఐ సూ పరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, డాక్టర్ గోపికృష్ణారెడ్డి, డాక్టర్ మధు కృష్ణారెడ్డి, డాక్టర్ కృష్ణ ప్రశాంతి, డాక్టర్ హరనాథ్ రెడ్డి,డాక్టర్ హరికృష్ణ, డాక్టర్ మణికర్ణిక, డాక్టర్ మదనమోహన్ రెడ్డి,డాక్టర్ సూర్య ప్రకాష్, డాక్టర్ మాధవి, డాక్ట ర్ వరప్రసాద్, డాక్టర్ గంటా రాజశేఖర్, డాక్టర్ గంగిరెడ్డి, డాక్టర్ సాధన, డాక్టర్ సునీత, ప్రముఖ రాజకీయ నాయకులు, వైద్యులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గౌరిపెద్ది పాండిత్యం గురించి తెలుసుకోవాల్సిన అవసరం నేటి తరానికి ఉంది

- 101వ జయంతి సభలో టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర రెడ్డి



తిరుపతి(టీటీడీ), సెప్టెంబర్ 10, మనం న్యూస్: గౌరి పెద్ది రామసుబ్బ శర్మ పాండిత్యం గురించి తెలుసుకోవాల్సిన అవసరం నేటి తరానికి ఎంతో ఉందని టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర రెడ్డి అన్నారు. గౌరి పెద్ది రామసుబ్బ శర్మ 101వ జయంతి సందర్భంగా ఆదివారం రాత్రి శ్రీ అన్నమాచార్య కళామందిరంలో జరిగిన సభకు చైర్మన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గౌరి పెద్ది రామసుబ్బ శర్మ పై ప్రచురించిన ప్రత్యేక సంచికను ఈ సందర్భంగా ఆయన ఆవిష్కరించారు.కరుణాకర రెడ్డి మాట్లాడుతూ, అద్భుతమైన సాహితీ సృజన చేసిన ప్రముఖులలో గౌరి పెద్ది ఒకరని అన్నారు. తమ చిన్న తనంలో తెలుసుకున్న సాహితీ విషయాలను తలచుకుని నేటి తరం వారిని చూసి బాధపడటం తప్ప ఏమీ చేయలేని పరిస్థితి ఉందన్నారు.అన్నమాచార్య కళామందిరం, త్యాగరాజమందిరం తిరుపతి లో గొప్ప సాహితీ వేదికలుగా నిలిచాయన్నారు. గౌరిపెద్ది వారి గురించి మాట్లాడటం తన అదృష్ట మన్నారు. నేటి తరం వారు తమ కంటే ముందున్న గొప్ప తరాన్ని గురించి తెలుసుకోలేక పోతున్నారనే బాధ ఉందన్నారు. నేటి తరానికి అలాంటి వారి గురించి తెలుసుకోవాలన్న తపన లేదని, చెప్పే వారు కూడా లేరని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అన్నమాచార్య కళామందిరంతో తనకు చిన్ననాటి నుండి ఉన్న అనుభూతులను కరుణాకర రెడ్డి గుర్తు చేసుకున్నారు. నేటి కాలంలో సాహిత్య పుస్తకాలు చదివే అలవాటు తగ్గి పోయిందని, ఇది సమాజానికి మంచిది కాదని కరుణాకరరెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. గతాన్ని ఒక్కసారి తిరగేసి మనసుతో చదివితే పరిపూర్ణులు కాగలిగినంత పాండిత్య శక్తి పూర్వీకులు మనకు ఇచ్చారని ఆయన తెలిపారు. అలాంటి పాండిత్యాన్ని నేటి తరానికి పరిచయం చేసే ప్రయత్నం గతంలో చేశానని, మరో సారి ప్రయత్నం చేస్తానని, ఇది అందరి సహకారంతో జరగాల్సిన పని అని ఆయన చెప్పారు. స్విమ్స్ డైరెక్టర్ డాక్టర్ ఆర్వీ కుమార్ నవచండీ సంప్రదాయం- వైదికత, పమిడి కాల్వ మధుసూధన్ గౌరిపెద్ది వారి సాహిత్య సంవీక్షణం, డాక్టర్ నాగరాజ్య లక్ష్మి గౌరి పెద్దివారి పాండిత్యం -అవధాన పద్య సౌరభం అంశాలపై ఉపన్యసించారు. గౌరి పెద్ది కుమారులు శంకర భగవాన్ పాల్గొన్నారు. అన్నమాచార్య ప్రాజెక్టు సంచాలకులు డాక్టర్ ఆకెళ్ళ విభీషణ శర్మ సభకు అధ్యక్షత వహించారు.

## శ్రీనివాసులు ఆచారికి పురోహిత సేవరత్న బిరుదు ప్రధానం



బంగారుపాళ్యం, సెప్టెంబర్ 10, మనం న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వకర్మ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన వివిధ ప్రాంతాలకు చెందిన పలువురుని ఎంపిక చేశారు ఇందులో భాగంగా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాలెం మండల కేంద్రంలోని తగ్గువారిపల్లి గ్రామ పంచాయతీ నందు గల దండుమారెమ్మ ఆలయ ప్రధాన అర్చకులు మరియు జ్యోతిష్యంలో ప్రావీణ్యం పొందిన పూజారి శ్రీనివాసాచార్యులకు పురోహిత సేవారత్న బిరుదు మరియు స్వర్ణ నంది జాతీయ అవార్డుకు ఎంపిక అయినట్లు సేవ ట్రస్ట్ సభ్యులు గౌరీ శంకర్ తెలిపారు శ్రీనివాస ఆచార్యులు జ్యోతిష్య అర్చక పురోహిత రంగంలో చాలా సంవత్సరాలుగా పరిసర గ్రామాలు పట్టణాలు ఆంధ్ర తమిళనాడు కర్ణాటక రాష్ట్రంలో యజ్ఞయాగాది క్రతువులు సకల దేవత ప్రతిష్టలు నిర్వహిస్తూ జ్యోతిష్య విషయాలను అందరికి తెలియజేస్తూ ధర్మబద్ధంగా వైదిక కార్యక్రమాలు నిర్వహించేవారు వీరిని ఆంధ్ర ప్రదేశ్ విశ్వకర్మ సేవ ట్రస్ట్ వారు గుర్తించి సెప్టెంబర్ 10న విజయవాడలో ఆదివారం శ్రీనివాసచార్యులకు పురోహిత సేవరత్న బిరుదు మరియు స్వర్ణ నంది జాతీయ పురస్కారంను అందచేశారు శ్రీనివాసాచారులకు నంది పురుష పురస్కారం రావడంతో బంగారుపాళ్యం. తగ్గువారిపల్లి ప్రజలు అభినందనలు తెలిపారు.

## ముత్యాలమ్మకు వెండికళ్ళు, నుదుట బొట్టు బహుకరణ



శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 10, మనం న్యూస్ : శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం కు అనుబంధ దేవాలయమైన ముత్యాలమ్మ దేవాలయం కు తిరుపతికి వాస్తవ్యులు శ్ రాజేంద్రన్ ఆదిలక్ష్మి దంపతులు రుషియేంద్ర బాబు ,జయంతి, సుదాకర్ పద్మావతి, నారాయణ ధనలక్ష్మి కుటుంబ సభ్యులు అమ్మవారికి వెండి కళ్ళు, వెండి నుదుటి బొట్టు, ఇత్తడి శూలం బహుకరించారు.శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు ఆధ్వర్యంలో దేవస్థానకు వారు ఆదివారం వితరణ చేశారు.

## చట్టానికి ఎవ్వరూ అతీతులు కారు

- తిరుపతి జిల్లా వైయస్సార్సీపీ లీగల్ సెల్ అధ్యక్షులు టి. ముని బాల సుబ్రమణ్యం (దొరబాబు )



తిరుపతి, సెప్టెంబర్ 10, మనం న్యూస్ :వందలకోట్ల రూపాయల స్కిల్ స్కాం కేసులో మంగళగిరి సిఐడి పోలీసులు శనివారం అరెస్టు చేసి చంద్రబాబు నాయుడిని విజయవాడ ఏసీబీ కోర్టులో ప్రవేశపెట్టగా,న్యాయమూర్తి 14 రోజులపాటు ఆయనను జ్యూడిషియల్ రిమాండ్ లో ఉంచాల్సిందిగా ఆదేశాలివ్వడంతో చట్టానికి ఎవ్వరూ అతీతులుకారని మరోసారి రుజువయ్యిందని తిరుపతి జిల్లా వైయస్సార్సీపీ లీగల్ సెల్ అధ్యక్షులు టి. మునిబాల సుబ్రమణ్యం (దొరబాబు ) అన్నారు.సిఐడి పోలీసులు దాకలు చేసిన రిమాండ్ నివేదికలో ప్రాథమిక సాక్ష్యాధారాలు ఉన్నాయన్న అంశాలను పరిగణలోకి తీసుకున్న తరువాతే ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు నాయుడికి ఏసీబీ న్యాయస్థానం రిమాండ్ విధించారని దొరబాబు వివరించారు.చట్టం తనపని తాను చేసుకుపోతుందని,నేరానికి పాల్పడ్డ ఎంత పెద్దవారినైనా చట్టం వదిలి పెట్టదని చంద్రబాబు రిమాండ్ విషయంలో స్పష్టమైందని చెప్పారు.చంద్రబాబు కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని దారి మళ్ళించి నేర కుట్రకు పాల్పడ్డారని దొరబాబు గుర్తుచేశారు.

## చంద్రబాబు నాయుడు అరెస్ట్‌తో నిరాహార దీక్షకు దిగిన టీడీపీ నేతలు

- అనుమతి లేదని అరెస్ట్ చేసిన పోలీసులు

శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 10, మనం న్యూస్ : మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అరెస్ట్ కు నిరసనగా ఆదివారం టీడీపీ నేతలు, కార్యకర్తలు సామూహిక నిరాహార దీక్షకు దిగారు. అయితే తాము అనుమతి ఇవ్వలేదని పోలీసులు టీడీపీ నేతలు, కార్యకర్తలను అరెస్ట్ చేశారు. ఈ నేపథ్యంలో టీడీపీ నేతలకు పోలీసులకు మధ్య వాగ్వివాదం చోటు చేసుకుంది. పరస్పరం వాదనలకు దిగడంతో ఉద్రిక్తత చోటుచేసుకుంది. శ్రీకాళహస్తితో పాటు, పరిసర మండలాల టీడీపీ నాయకులు, కార్యకర్తలు నిరసనకు దిగారు. వారిని కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. శనివారం కూడా టీడీపీ అధినేత అరెస్ట్ తో తెలుగు తమ్ముళ్లు ఆందోళనలు చేపట్టడం అరెస్ట్ కావడం సాయంత్రం విడుదల పొందడం జరిగింది.

## మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అరెస్ట్ అక్రమం

- పీసీసీ రాష్ట్ర కార్యదర్శి కలికిరి నారాయణ స్వామి



పాకాల, సెప్టెంబర్ 10, మనం న్యూస్ : మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ను అరెస్ట్ అక్రమమని పీసీసీ రాష్ట్ర కార్యదర్శి కలికిరి నారాయణ స్వామి అన్నారు. ఆదివారం పాకాలలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు అరెస్ట్ కుట్ర పూరితంగా జరిగిందని, చివరికి న్యాయమే గెలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో కక్ష్యలు,కార్పణ్యాలకు చోటులేదని ప్రస్తుత పాలకులు గుర్తుంచుకోవాలని హితవు పలికారు. ముఖ్యంగా వ్యక్తిగత ద్వేషాలను రాజకీయాలకు ముడి పెట్టకుండా రాజకీయాలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు ఉదయ్, సుబ్రమణ్యం, రవి పాల్గొన్నారు.

## ఇలగనూరు హరిజనవాడలో కృష్ణాష్టమి



తొట్టంబేడు, సెప్టెంబర్ 10, మనం న్యూస్ : తొమ్మిది రోజులు ఉభయాల్లో భాగంగా.... ఆదివారం మూడో రోజు సందర్భంగా గ్రామంలో కోలాటాలు, ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కలవగుంట భరత్ రెడ్డి హాజరయ్యి.. కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు... గ్రామస్తులు ఆయనను ఘనంగా సన్మానించారు.. ఈ కార్యక్రమంలో వెంకటాద్రి, ఎల్లయ్య, వెంకటయ్య, నాగూరయ్య, చిన్న ఎల్లయ్య, కుమార్, ప్రేమ్ కుమార్, కాలయ్య, సురేష్,నవీన్, భాను, సందీప్, రాము, శ్రావణ్, సంతోష్, శివయ్య, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశశి గణేశ స్కాన్స్ అండ్ డయాగ్నోస్టిక్స్ ప్రారంభం



తిరుపతి, సెప్టెంబర్ 10, మనం న్యూస్ : శ్రీశశి గణేశ స్కాన్స్ అండ్ డయాగ్నోస్టిక్స్ సెంటర్ ను తిరుపతి శాసనసభ్యులు టిటిడి చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి చేతుల మీదుగా ఘనంగా ప్రారంభించారు. స్థానికకోటకొమ్మల వీధిలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీశశి గణేశ స్కాన్స్ అండ్ డయాగ్నోస్టిక్స్ ను ఆదివారం ఘనంగా ఆరంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీటీడీ చైర్మన్, ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా టీటీడీ చైర్మన్ భూమన మాట్లాడుతూ అత్యాధునిక సౌకర్యాలతో శ్రీశశి గణేశ స్కాన్స్ అండ్ డయాగ్నోస్టిక్ సెంటర్ ను ప్రారంభించడం శుభపరిణామమన్నారు. ఈ సందర్భంగా ఆ సెంటర్ అధినేతలు డాక్టర్ శశికళ, గణేష్ కుమార్ ను ఆయన అభినందించారు. అనంతరం డాక్టర్ శశికళ మాట్లాడుతూ అన్ని రకాల ఎంఆర్ఎస్ఐ, సిటీ 3డీ/ 4డీ అల్ట్రాసౌండ్, మాస్టర్ హెల్త్ చెకప్ వంటి సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమానికి ఎంపీ డాక్టర్ మద్దెల గురుమూర్తి, ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం, మేయర్ డాక్టర్ శిరీష, తిరుపతి జిల్లా ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు కేవీ చౌదరి, డాక్టర్ మదుసూధన్ రావు పాల్గొని శ్రీశశిగణేశ స్కాన్స్ అండ్ డయాగ్నోస్టిక్స్ సెంటర్ అధినేతలను అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## పోలీస్ స్టేషన్ ఎదుట నిరసన చేపట్టిన టీడీపీ నాయకులు



బుచ్చినాయుడు కండ్రిగ, సెప్టెంబర్ 10, మనం న్యూస్ : టీడీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసనగా రెండవ రోజు బి యన్ కండ్రిగ మండల టీడీపీ నేతలు, కార్యకర్తలు ఆందోళనకు దిగారు. మండల టీడీపీ అధ్యక్షులు సుదాకర్ నాయుడు, మాజీ జిల్లా గ్రంధాలయ చైర్మన్ కన్నయ్య నా యుడు ఆధ్వర్యంలో ఆదివారం పోలీస్ స్టేషన్ ఎదుట నిరసనకు దిగారు. దీంతో సీఐ విక్రమ్ నిరసనకారులను అదుపులో కి తీసుకున్నారు. నాయకులు స్టేషన్ లోనే తమ నేతకు బెయిల్ వస్తుందన్న సమాచారంతో మొబైల్ లో సమాచారం చూస్తూ గడుపుతున్నారు. కార్యక్రమంలో నాయకులు మునియ్య నాయుడు, రఘు, మధునాయుడు, మునయ్య శ్రీను, రమేష్, శశి, మునిసుబ్బయ్య, మునిరాజా, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు వేయించాలని ఎమ్మెల్యేకు వినతి

- స్మశాన వాటిక వెళ్లేందుకు ఇబ్బందులకు గురవుతున్న ముస్లింలు



గోనెగండ్ల, సెప్టెంబర్ 10. (మనం న్యూస్) : గోనెగండ్ల మండల పరిధిలోని హెచ్ కైరవాడి గ్రామంలో ముస్లిం సోదరులు ఎవరైనా మరణిస్తే స్మశాన వాటికకు వెళ్లేందుకు రహదారి సరిగ్గా లేక బురదలో ఇరుక్కుపోతున్నామని స్మశాన వాటికకు వెళ్లేందుకు సీసీ రోడ్డు వేయించి స్మశాన వాటిక రాస్తా సుగుమం చేయాలని కైరవడి గ్రామ మైనార్టీలు ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డిని వినతి పత్రం ద్వారా కోరారు గ్రామంలో రైతులతో ముఖాముఖి కార్యక్రమానికి వచ్చిన ఎమ్మెల్యేను జామియా మసీద్ కార్యదర్శి షేక్ అహ్మద్ ఎమ్మెల్యేను పూలమాల శాలువా పూల బొకేతో ఘనంగా సత్కరించారు అనంతరం గ్రామంలో నెలకొన్న స్మశాన వాటిక కు వెళ్లేందుకు సీసీ రోడ్డు మంజూరు చేయించాలని వినతి పత్రం ద్వారా కోరారు ఈ కార్యక్రమంలో గ్రామ మైనార్టీ నాయకులు బందే నవాజ్, మోహన్ రెడ్డి, శీను తదితరులు పాల్గొన్నారు.

## జువ్వాజి సుంకన్న గౌడ్ సేవా సమితి ఆధ్వర్యంలో గర్భిణులకు అన్నదానం



నందికొట్కూరు టౌన్, సెప్టెంబర్ 10, (మనం న్యూస్) : నందికొట్కూరు పట్టణంలోని ప్రభుత్వ వైద్య ఆరోగ్య కేంద్రంలో శ్రీ సాయిరాం విద్యాసంస్థల అధినేత పి. సుధాకర్ రెడ్డి సహకారంతో కూతురు పి. దివ్య రెడ్డి జన్మదిన సందర్భంగా, జువ్వా జి సుంకన్న గౌడ్ సేవా సమితి ఆధ్వర్యంలో గర్భిణీలకు రోగులకు, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గర్భిణీలకు రోగులకు, అన్నదానం చేయడం గర్వించదగ్గ విషయ మన్నారు. డాక్టర్ శ్వేత, హెడ్ నర్స్ భువనేశ్వరి, ల్యాబ్ టెక్నీషియన్ ధనుంజయ, నేతృత్వంతో వైద్యులు మెరుగైన చికిత్సలు అందిస్తున్నారని తెలిపారు. 200 మంది గర్భిణీలు చికిత్స కోసం ప్రభుత్వ వైద్య ఆరోగ్య కేంద్రానికి వస్తున్నారంటే అది వైద్యుల సేవ నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో జువ్వాజి సుంకన్న గౌడు సేవా సమితి అధ్యక్షులు శ్రీకాంత్ గౌడ్, దేశెట్టి శ్రీనివాసులు, అరుణ్, రమేష్, ఆనంద్, బజాజ్ రంగస్వామి, పాల్గొన్నారు.

## చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా సామూహిక దీక్షలు



వెల్దుర్తి, సెప్టెంబర్ 10. (మనం న్యూస్) : వెల్దుర్తి, క్రిష్ణగిరి మండలం టీడీపీ నాయకులు ఆదివారం వెల్దుర్తి పాత బస్టాండ్ సమీపంలో చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును వ్యతిరేకిస్తూ ఎల్వి ప్రసాద్ బలరాం గౌడ్, టిడిపి కార్యకర్తలు నిరాహార దీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎల్వి ప్రసాద్ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడుని అరెస్టు చేసి జగన్ ఒక నీచమైన బుద్ధి ఏంటో రెండు రాష్ట్రాల తెలుగు ప్రజలు చూస్తున్నారు. వచ్చే ఆరు నెలల్లో ఎలక్షన్ దగ్గర సమీపిస్తున్న సందర్భంగా చంద్రబాబు మీద కేసు పెట్టడం జరిగింది ఎన్ని కేసులు పెట్టిన చంద్రబాబు వెంట్రుక కూడా పీకలేవని ఈ నిరసన సందర్భంగా చెప్పడం జరిగింది. ఈ తెలుగు రాష్ట్రాల్లో కనివిని ఎరుగని రెండు కేసులు ఉన్నాయి. ఒకటి గొడ్డలి కేసు తన చిన్నానను బలి కొన్నది రెండవది కోడి కత్తి కేసు ఒక రాజకీయ చదరంగం కోసం వాడుకున్నది. గొడ్డలి కేసు నిజ నిజాలు తెలపకుండా తెలంగాణకు బదిలీ చేసిన చవట దద్దమ్మ ఈ జగన్ అని విరుచుకోబడ్డారు. సొంత చెల్లిని తల్లిని తన రాజకీయ మనుగడకు వాడుకొని పక్క రాష్ట్రమైన తెలంగాణకు తరిమిన రాజకీయ చరిత్ర అని అధికారం పొందిన వెంటనే ప్రజావేదిక కూల్చి సైకో బుద్ధి ఏంటో ప్రజలు తెలుసుకున్నారు మా బాబుని అరెస్టు చేయడం మీ బాబు తరము కాలేదు నీవు ఎంత అని చెప్పవచ్చారు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికే దిక్సూచి అయినటువంటి మా చంద్రబాబుని అరెస్ట్ వారెంట్ జారీ చేసి ఒక దొంగలాగా లండన్ కు వెళ్లి నీ రాజకీయ బుద్ధి ఏంటో రెండు రాష్ట్ర ప్రజలు చూస్తున్నారని త్వరలో 2024 లో మళ్లీ నిన్ను జైలుకు పంపే రోజులు దగ్గర ఉన్నాయని సవాలు విసిరారు. ఈ నిరాహార దీక్షకు రెండు మండలాలు నుంచి టిడిపి కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణంలో ప్రభుత్వం నిర్లక్ష్యం

- మండలంలోని 60 వేల ఎకరాలకు సాగునీరు అందించాలి
- హంద్రీనీవాకు గుండ్లకొండ దగ్గర స్లూయిజ్ ఏర్పాటు చేసి కోటకొండ వరకు సాగునీరు ఇవ్వాలి
- మండలంలోని చెరువులన్నీ హంద్రీనీవా ద్వారా నీళ్లు నింపాలి
- పెండింగ్ పిల్ల కాలువల నిర్మాణాలు పూర్తి చేయాలి




దేవనకొండ, సెప్టెంబర్ 10. మనం న్యూస్ : దేవనకొండ జిల్లాలో సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణంలో ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తుందని, పెండింగ్ ప్రాజెక్టుల నిర్మాణాలకు నిధులు కేటాయింపక రైతులకు సాగునీరు, త్రాగునీరు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్టు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, రైతు సంఘం అధ్యక్షులు వెంకటేశ్వర్లు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు వీర శేఖర్ ఆరోపించారు. హంద్రీనీవా ద్వారా గుండ్లకొండ వద్ద ఏర్పాటు కోటకొండ మాచపురం వరకు సాగునీరు రైతులకు ఇవ్వాలని కోరుతూ రైతు సంఘం ఆధ్వర్యంలో ఆదివారం పి కోటకొండ గ్రామంలో ప్రారంభమైన పాదయాత్ర బేతపల్లి, చెల్లెల చెలిమల బంటుపల్లి, గుడిమి రాళ్ల, మీదుగా గుండ్లకొండ కు చేరుకుంది. ఈ పాదయాత్రకు ముఖ్య అతిథులుగా వారు హాజరయ్యారు. రైతు సంఘం మండల కార్యదర్శి సూరి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ పాలకుల, ప్రజా ప్రతినిధుల చిత్తశుద్ధి లోపం వలన ప్రతి ఏటా వర్షభావ పరిస్థితులతో కరువులు ఏర్పడి రైతులు పెట్టిన పెట్టుబడులు రాక ఆత్మహత్యలకు పాల్పడిన సంఘటనలు ఉన్నాయని గుర్తు చేశారు. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్లో ఆగస్టు నెలలో వర్షాలు కురవక రైతుల పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయన్నారు. మండలంలో హంద్రీనీవా పెద్ద కాలువ ద్వారా నీళ్లు పోతున్నాయని, ఓడిసిపట్టి మండలంలోని ప్రతి ఎకరాకు నీళ్లు ఇచ్చే అవకాశం ఉందని అయినా అంగట్లో అన్ని ఉన్న అల్లుడు నోట్లో శని అన్నట్లు పాలకుల చిత్తశుద్ధిలోపం, బాధ్యతరాహిత్యం వల్ల మండల రైతాంగానికి శాపంగా మారిందని పేర్కొన్నారు.గుండ్లకొండ దగ్గర హంద్రీ నీవా కాలువ కు స్లుయిజ్ ఏర్పాటు చేయడం ద్వారా మండల లోని పైతట్టు గ్రామాలైన గుండ్లకొండ, గుడిమిరాళ్ళ, బంటుపల్లి, చేలిమి చెలిమిల, బేతపల్లి, బండపల్లి, కోటకొండ, అదే విధంగా వెంకటాపురం ,పల్లెదొడ్డి, మాచాపురం వరకు సాగునీరు ఇవ్వడానికి అవకాశం ఉంది కావున వెంటనే ప్రభుత్వం గుండ్లకొండ దగ్గర స్లుయిజ్ ఏర్పాటు చేసి పై గ్రామాలకు సాగునీరు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. నేలతలమరి చెరువు, గుండ్లకొండ బానకుంట, గుడిమరాళ్ళ నిమ్మల బండ చెరువు, తుమ్మలచెరువు, బంటుపల్లి కుంట ,చెలిమి చెలిమిల చెరువు, బండపల్లి చెరువు, కోటకొండ చిన్నోని చెరువు ,మాచాపురం పెద్ద చెరువు, మరియు బురకుంట చెరువుకు హంద్రీనీవా ద్వారా నీళ్లు మళ్లించడం ద్వారా ఈ ప్రాంతం సస్యశ్యామలం కావడానికి అవకాశం ఉంది చెరువులు నింపడం ద్వారా భూగర్భ జలాలు పెరిగి రైతులకు మరింత ఉపయోగకరంగా ఉంటుందన్నారు. హంద్రీనీవా ద్వారా మండలంలో 46వేల ఎకరాలకు సాగునీరు ఇవ్వాలని అధికారికంగా ఉన్నప్పటికీ పిల్ల కాలువల నిర్మాణాలు పెండింగ్లో ఉన్నందున రైతులకు సాగునీరు అందించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలు గేళ్లుగా పూర్తయినప్పటికీ నిధుల కేటాయింపు జరగకపోవడంతో పిల్ల కాలువ నిర్మాణాలు అసంపూర్తిగా ఉన్నాయన్నారు. ఈ పాదయాత్రకు జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మహేంద్ర నాయుడు మద్దతు తెలిపి పాదయాత్రలో పాల్గొని సంఘీభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమగ్ర అభివృద్ధి కమిటీ నాయకులు గౌస్ దేశాయ్, రైతు సంఘం, ప్రజా సంఘాల నాయకులు అశోక్, శ్రీరాములు , యూసుఫ్ భాష, బడేసాబ్, బజారి, ఓంకార్, సుధాకర్, శ్రీనివాసులు, మహేంద్ర, సుంకన్న పాల్గొన్నారు.

## అవినీతి సొమ్ముతో ఎమ్మెల్యేలను కొన్న చరిత్ర చంద్రబాబుది

- ఎమ్మెల్సీ రామ సుబ్బారెడ్డి



గోనెగండ్ల, సెప్టెంబర్ 10. (మనం న్యూస్) : ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో అవినీతి సొమ్ముతో 23 మంది ఎమ్మెల్యేలను కొన్నచరిత్ర చంద్రబాబు నాయుడుదని ప్రస్తుత ఎమ్మెల్సీ కర్నూలు జిల్లా వైయస్సార్ పార్టీ రీజినల్ కోఆర్డినేటర్ రామసుబ్బారెడ్డి ఎమ్మిగనూరు ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి కర్నూలు నగర మేయర్ బివై రామయ్య అన్నారు. ఆదివారం గోనెగండ్ల మండల పరిధిలోని హెచ్ కైరవాడి గోనెగండ్ల లో జరిగిన వివిధ కార్యక్రమాల్లో వారు పాల్గొన్నారు.మండల కేంద్రమైన గోనెగండ్లలో 2.5 కోట్ల రూపాయలతో చేపట్టనున్న ప్రధానమంత్రి జలజీవన్ మిషన్ పనులకు భూమి పూజ నిర్వహించారు.ఈ పథకం కింద గోనెగండ్లలో 90వేల లీటర్ల స్టోరేజ్ చేసే మూడు ఓవర్ హెడ్ ట్యాంకులు నిర్మించడంతోపాటు ఎస్ఎస్ ట్యాంక్ వద్ద అదనంగా రెండు ఫిల్టర్ బెడ్లను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో వైకాపా సీనియర్ నాయకులు ఎర్రకోట జగన్ మోహన్ రెడ్డి ఎంపిపి నసురుద్దీన్ సర్పంచ్ హైమావతి ఆర్డబ్ల్యూఎస్ డీఈ సాంబయ్య ఏఈ శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం స్థానిక భాషా ఫంక్షన్ హాల్లో మండలంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన వైకాపా నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2014 నుంచి 19 వరకు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో వైయస్సార్ పార్టీ బీం ఫాంపై గెలిచిన 23 మంది ఎమ్మెల్యేలను తన అవినీతి సొమ్ముతో కొన్న చరిత్ర చంద్రబాబు నాయుడుని అన్నారు.ఆయన సత్య హరిశ్చంద్రునికి వారసుడు కాదని విమర్శించారు.స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాం నిధులలో వందల కోట్ల రూపాయలను అవినీతితో నొక్కేశారని తప్పు చేసిన వారు శిక్ష అనుభవించక తప్పదని అన్నారు. కార్యక్రమంలో ఎమ్మిగనూరు మున్సిపల్ వైస్ చైర్మన్ నజీర్ అహ్మద్ వైస్ ఎంపీపీ వెంకటరామిరెడ్డి సింగిల్ విండో ప్రెసిడెంట్ మాజీ సింగిల్విండో కాశి రెడ్డి మండల కన్వీనర్ దొరబాబు నాయుడు మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ మన్సూర్ భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ కొరకు ఉపాధ్యాయులు ఉద్యమించాలి

- ఏపీటీఎఫ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు
- సిహెచ్ మంజుల,కే.భాను మూర్తి




మంత్రాలయం, సెప్టెంబర్ 10,(మనం న్యూస్) : ప్రభుత్వము అవలంబిస్తున్న విద్యారంగ వ్యతిరేక విధానాల వల్ల ప్రభుత్వ పాఠశాలల మనుగడ ప్రశ్నార్థకంగా మారబోతుందని దీనిని ఎదుర్కోవడం కోసం ఉపాధ్యాయులు ఉద్యమించాల్సిన అవసరం ఉందని ఏపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సిహెచ్ మంజుల, కె. భానుమూర్తి తెలియజేశారు. మంత్రాలయంలో రెండు రోజుల పాటు రాష్ట్ర అధ్యయన తరగతుల్లో భాగంగా రాష్ట్ర స్థాయి నాయకుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు.117 జీవో ద్వారా రాష్ట్రంలోని అనేక పాఠశాలలోని 3, 4,5, తరగతులను హై స్కూల్లో విలీనం చేయడం వల్ల వేలాది ఉపాధ్యాయ పోస్టలు మిగులు పడ్డాయని, రెండు మాధ్యమాలను బదులు ఒకే మాధ్యమం వల్ల కూడా వేలాది పోస్టులు మిగులు ఏర్పడ్డాయని దీని ద్వారా విద్యారంగంలో నాణ్యత లోపించిందని వారు పేర్కొన్నారు. ప్రాథమిక పాఠశాలలో ఒకటి రెండు తరగతులలో విద్యార్థులు లేని పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. మూడు నెలలు గడిచిన నేటికి ఉపాధ్యాయుల జీతాలు చెల్లించడంలో ప్రభుత్వము ఘోరంగా విఫలమైందని వారు దుయ్యబట్టారు. ఈ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడం కోసం ప్రిన్సిపల్ సెక్రెటరీ పాఠశాలలను విసిట్ పేరుతో వస్తూ ప్రభుత్వ పాఠశాలల, ఉపాధ్యాయుల ప్రతిష్ట దిగజార్చే విధంగా ఆయన వీడియోల ద్వారా ప్రచారం చేయడం వల్ల తల్లిదండ్రులుకు ప్రభుత్వ పాఠశాలల పట్ల విశ్వాసం పోయి, ప్రైవేటు పాఠశాలలకు మేలు చేకూర్చే విధంగా ఉందని ఏపీటీఎఫ్ అభిప్రాయ పడుతుందన్నారు. రెండు రోజుల ఈ తరగతులలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కె. అశోక్ కుమార్, ఏ. శ్యాంసుందర్ రెడ్డి, టీ. త్రినాధ, కె. నాగ సోమేశ్వరమ్మ, కార్యదర్శులు డి సరస్వతి, సయ్యద్ చాంద్ బాషా, బి. రఘుబాబు యన్. రవికుమార్, ఉపాధ్యాయ పత్రిక ప్రధాన సంపాదకులు షేక్ జిల్లాని, పూర్వ ప్రధాన కార్యదర్శి పాండురంగ వరప్రసాద్ అన్ని జిల్లాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, కర్నూలు జిల్లా అధ్యక్షులు ఎం. రంగన్న ప్రధాన కార్యదర్శి బి. నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబును జైలుకు పంపితే మీ పతనం తప్పదు

- నంద్యాల జిల్లా టీడీపీ మాజీ అధ్యక్షులు గౌరు వెంకటరెడ్డి
- చంద్రబాబు అరెస్టుపై సామూహిక నిరాహార దీక్ష కార్యక్రమం




నందికొట్కూరు టౌన్, సెప్టెంబర్ 10, (మనం న్యూస్) : చంద్రబాబును జైలుకు పంపితే మీ పతనం తప్పదని నంద్యాల జిల్లా టీడీపీ మాజీ అధ్యక్షులు గౌరు వెంకటరెడ్డి పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును అక్రమ అరెస్టు చేసినందుకు నిరసనగా నందికొట్కూరు పట్టణంలోని ఆదివారం నంద్యాల పార్లమెంటు ఇంచార్జి మాండ్ర శివానందరెడ్డి, నందికొట్కూరు ఇంచార్జ్ గౌరు వెంకటరెడ్డి, ఆదేశాల మేరకు టిడిపి అసెంబ్లీ ఇన్చార్జ్ జయ సూర్య ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబుపై కుట్ర పన్నీఅక్రమంగా కేసు బనాయించారని ఆయనను వెంటనే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. గౌరు వెంకటరెడ్డి మాట్లాడుతూ నీతి నిజాయితీగా మారుపేరు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని ఆయనను అరెస్టు చేయడం జైలుకు పంపడం జరిగితే రాష్ట్ర ప్రజలు చూస్తూ ఊరుకోరని, వైకాపా ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని ఆయన అన్నారు . ముఖ్యమంత్రి వైయస్ జగన్ కేవలం చంద్రబాబుపై కక్ష కట్టి అధికార పార్టీపై పెరుగుతున్న వ్యతిరేకత తట్టుకోలేక, రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ రాష్ట్రంలో అధికారం చేపట్టబోతుందని దురుద్దేశంతో చంద్రబాబును పై తప్పుడు కేసులు బనాయించి జైలుకు పంపేలా చేస్తున్నారని ఇది కరెక్ట్ కాదన్నారు. అక్రమ అక్రమ అరెస్టులకు నిరసనగా తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమాలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ ఇన్చార్జ్ జయ సూర్య, టిడిపి అధికార ప్రతినిధి కాకరవాడ చిన్న వెంకటస్వామి, నియోజకవర్గ నాయకులు బండి జయరాజు, ముత్తు జావలి, కాతా రమేష్ రెడ్డి, వెంకటేశ్వర్ల యాదవ్, సంపత్ కుమార్ యాదవ్, రఘురామిరెడ్డి, ఓబుల్ రెడ్డి, మండ్రా రత్నాకర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, నారాపురెడ్డి, నిమ్మకాయల రాజు, కళాఖర్,బి.రాజన్న, ప్రవీణ్ రగడ, ప్రభు కుమార్, ఇంతియాజ్, రవికుమార్ యాదవ్, సురేష్, బ్రహ్మయ్య, రవి చౌదరి, గని, బ్రహ్మానందరెడ్డి, పగడం శేఖర్, పాలమారి నాగరాజు, ఇంతియాజ్ భాష, రాజశేఖర్, మద్దిలేటి, పాల బాబు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## భూకంపానికి 2వేల మంది బలి..

మొరాకో, సెప్టెంబర్ 10 : మొరాకోలో సంభవించిన భారీ భూకంపంలో మృతుల సంఖ్య 2 వేలు దాటింది. గాయపడిన వారి సంఖ్య 2వేల 59కి చేరింది. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. ఉత్తర ఆఫ్రికాలోని మొరాకోలో సంభవించిన భారీ భూకంపంలో మృతుల సంఖ్య 2,012కు పెరగ్గా, గాయపడిన వారి సంఖ్య 2,059 కు చేరింది. శిథిలాల కింద పెద్దసంఖ్యలో ప్రజలు చిక్కుకొనే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. మృతుల సంఖ్య భారీగా పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. రిక్టర్ స్కేల్పై 6.8 తీవ్రతతో నమోదైన ఈ భూకంపం ధాటికి.. గ్రామాలకు గ్రామాలే ధ్వంసమయ్యాయి. యునెస్కో ప్రపంచ వారసత్వ ప్రదేశంగా గుర్తించిన మకరేష్కు చుట్టు ఉన్న ప్రహరీ గోడకు తీవ్ర నష్టం వాటిల్లింది. 12వ శతాబ్దానికి చెందిన ప్రముఖ మసీదు కటూబియా సైతం దెబ్బతింది. భూకంప తీవ్రతకు రహదారులు భారీగా ధ్వంసమయ్యాయి. దీంతో మారుమూల ప్రాంతాలకు వెళ్లేందుకు రెస్క్యూ సిబ్బందికి ఆటం కం ఎదురవుతోంది. ఊహించని భూకంప విపత్తును ఎదుర్కొ నేందుకు.. సైన్యాన్ని రంగంలోకి దించారు మొరాకో రాజు. క్షేత్రస్థాయిలో తాత్కాలిక ఆస్పత్రులను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. ఘటనలో వేల మంది నిరాశ్రయిలయ్యారు. చాలా మంది ప్రభావిత ప్రాంతాలను విడిచి వెళుతున్నారు. మృతులకు నివాళిగా మూడు రోజుల పాటు సంతాప దినాలు ప్రకటించింది మొరాకో ప్రభుత్వం.

### సాయానికి ముందుకొచ్చిన పలు దేశాలు..

మొరాకోకు సాయం అందించేందుకు పలు దేశాలు ముందుకొచ్చాయి. శనివారం ప్రధాని నరేంద్ర మోదీ అవసరమైన సాయాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు. ఇజ్రాయిల్ కూడా మొరాకోకు సాయ పడడానికి ముందుకొచ్చింది. ఘటనపై విచారం వ్యక్తం చేసిన అమెరికా అధ్యక్షుడు జోబైడెన్.. అవసరమైన సాయాన్ని మొరాకోకు అందిస్తామని ప్రకటించారు. మొరాకోలో ఉన్న అమెరికన్ల గురించి నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు వెల్లడించారు. తుర్కియే, ఫ్రాన్స్, జర్మనీ కూడా మొరాకోకు సాయం అందించేందుకు ముందుకు వచ్చాయి. ఖతార్ కూడా మొరాకో ఘటనపై సానుభూతి వ్యక్తం చేసింది. బాధితులను కాపాడేందుకు అక్కడికి పోలీసులను పంపించింది. జోర్డాన్ సైతం సాయం ప్రకటించింది.

'భూకంపం బాధితులకు వైద్యపరంగా తక్షణ సాయం కావాలి. చాలా మందికి సర్జరీ, డయాలసిస్ అవసరమవుతాయి. కానీ భూకంపం ధాటికి స్థానిక ఆరోగ్య వ్యవస్థంతా దెబ్బతింది. దీంతో చికిత్స అందించేందుకు ఆటంకం ఏర్పడుతుంది.' అని అక్కడి అధికారులు తెలిపారు. ముందుగా ఆరోగ్య సేవలు పునరుద్ధరించేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు వారు వెల్లడించారు. అత్యవసరాలు అందించేందుకే మొదటి ప్రాధాన్యత ఇస్తున్నట్లు అధికారులు వివరించారు.

## బ్రిటన్లో చైనీయుల గూఢచర్యం..!

లండన్, సెప్టెంబర్ 10 : బ్రిటన్లో కొందరు చైనీయులు నిఘా కార్యకలాపాలకు పాల్పడు తున్నారనే ఆరోపణలు ఇటీవల వెలుగు చూశాయి. ఇద్దరు వ్యక్తులు గూఢచర్యానికి పాల్పడుతున్నట్లు బ్రిటన్ మీడియా పేర్కొనడం అక్కడ సంచలనం రేపింది. ఇలా బ్రిటన్ పార్లమెంటరీ ప్రజ్వాస్వామ్యంలో చైనా జోక్యంపై ఆ దేశ ప్రధాని రిషి సునాక్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. భారత్లో జరిగిన జీ20 సదస్సు సందర్భంగా ఈ విషయాన్ని చైనా ప్రధానమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. బ్రిటన్ రహస్య చట్టాల కింద ఇటీవల అక్కడ ఇద్దరు చైనీయులు అరెస్టయినట్లు యూకే మీడియా వెల్లడించింది. పార్లమెంటరీ పరిశోధకుడిగా ఓ వ్యక్తి బ్రిటన్లో గూఢచర్యానికి పాల్పడుతున్నారనే వార్తలు వినిపించాయి. ఇందులో 20ఏళ్లకుపైగా వయసున్న ఓ యువకుడు పరిశోధన పేరుతో కన్జర్వేటివ్ పార్టీకి చెందిన అనేక మంది ఎంపీలతో పరిచయం ఏర్పరచుకున్నట్లు సమాచారం. మరో వ్యక్తి (30) కూడా ఈ విధమైన చర్యలకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు రావడంతో వారిద్దర్నీ మార్చిలో బ్రిటన్ పోలీసులు అరెస్టు చేశారు. తూర్పు లండన్లో ఉంటున్న వారి ఇళ్లపై పోలీసులు సోదాలు చేశారు. బ్రిటన్ పార్లమెంటరీ వ్యవస్థపై పీపుల్స్ రిపబ్లిక్ ఆఫ్ చైనా తరపున చొరబాటు యత్నాలు జరుగుతున్నాయనే వార్తలు రావడంపై బ్రిటన్ ప్రభుత్వం అప్రమత్తమైంది. ఇదే విషయాన్ని భారత పర్యటనలో ఉన్న చైనా ప్రధానమంత్రి లీ కియాంగ్తో భేటీ సందర్భంగా చర్చించినట్లు బ్రిటన్ ప్రధాని కార్యాలయం అధికారప్రతినిధి వెల్లడించారు. దీనిపై చైనా స్పందన మాత్రం తెలియరాలేదు.

# చలమ అటవీ రేంజిలో కొరవడిన నిఘా

- గుర్తుతెలియని వ్యక్తులు అడవిలో సంచారం
- మూటల్లో గుర్తుతెలియని పదార్థాల తరలింపు
- సంచారం ఉన్నచోట నెమలి ఈకల గుర్తింపు
- వన్య ప్రాణుల మాంసము తరలిస్తున్నట్లు అనుమానం
- పట్టణాలలో ఫారెస్ట్ అధికారుల నివాసం
- కలప, వెదురు, బొగ్గు, వన్య ప్రాణుల మాంసము గుట్టు చప్పుడు కాకుండా తరలింపు
- ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో ఇష్టానుసారంగా కిందిస్థాయి సిబ్బంది విధులు













రుద్రవరం, సెప్టెంబర్ 10, మనం న్యూస్:నంద్యాల జిల్లా చలమ ఫారెస్ట్ రేంజ్ పరిధిలోని పెద్ద కంబలూరు, కోటకొండ, శ్రీరంగాపురం, తదితర గ్రామాల సమీపంలో ఉన్న నల్లమల అటవీ ప్రాంతం నుంచి కలప వెదురు బొగ్గు వన్యప్రాణుల మాంసము తరలిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. చలమ అటవీరేంజ్ పరిధిలోని నల్లమల్ల అడవుల్లో గుర్తుతెలియని వ్యక్తులు సంచరిస్తూ విలువైన కలప తో పాటు ఇతర అటవీ ఉత్పత్తులను గుట్టుచప్పుడు కాకుండా పట్టణాలకు తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఫారెస్ట్ అధికారుల నిఘా కొరబడడంతో గుర్తుతెలియని వ్యక్తులు ఇస్తానుసారంగా అడవుల్లోకి ప్రవేశించి నేరాలకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. గుర్తుతెలియని వ్యక్తులు సంచరించినచోట నెమలి ఈకలు పడి ఉండటాన్ని చూస్తే వారు నెమళ్లను వేటాడి చంపి వాటి మాంసాన్ని మూటల్లో కట్టుకొని సైకిళ్లపై తరలిస్తున్నట్లు పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. అటవీ ప్రాంతంలో కొన్నిచోట్ల కట్టెలు పేర్చి మంటలు వేస్తూ ఉండడంతో కలప ను బొగ్గులుగా తయారు చేస్తున్నారా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఫారెస్ట్ సిబ్బంది తమకు కేటాయించిన ఏరియాలలో విధులు నిర్వహించకపోవడంతో అడవిలోకి గుర్తు తెలియని వ్యక్తులు ఇష్టానుసారంగా ప్రవేశించి అడవుల్లో దొరికే కలప ఇతర అటవీ ఉత్పత్తులను తీసుకు వెళ్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. అడవుల్లో అనుమానాస్పదంగా తిరుగుతూ జంతువులను వేటాడి వాటి మాంసాన్ని పట్టణాలకు తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్న కొన్ని ముఠాలు అడవిలో తిరుగుతున్నట్లు పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఫారెస్ట్ ఉన్నతాధికారులు నల్లమల అడవుల్లో ఉన్న విలువైన కలప సంపద వన్య ప్రాణులు అంతరించిపోకుండా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉందని నల్లమల అడవి సమీపాన ఉన్న ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## జగనన్నకు చెబుదాం - స్పందన'' కార్యక్రమం

- జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్




నంద్యాల ప్రతినిధి, సెప్టెంబర్ 10. మనం న్యూస్: ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించేందుకు ఈ సోమవారం (11-09-23) నంద్యాల పట్టణం కలెక్టరేట్ లోని వైఎస్సార్ సెంటినరీ హాలులో వినూత్న తరహాలో ''జగనన్నకు చెబుదాం - స్పందన'' కార్యక్రమం ఉంటుందని జిల్లా కలెక్టర్డా.మనజిర్ జిలాని సమూన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించే స్పందన కార్యక్రమానికి సెప్టెంబర్ 11 వ తేదీ ఉదయం 9-30 గంటలకు జిల్లాధికారులందరూ హాజరు కావాలని కలెక్టర్ తెలిపారు.అలాగే జిల్లా కేంద్రంతో పాటు మండల, నియోజకవర్గ, డివిజన్ స్థాయిలో కూడా యథాతథంగా ''జగనన్నకు చెబుదాం - స్పందన'' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## టైక్వాండో క్రీడాకారులకు దుస్తులు పంపిణీ

- డాక్టర్ బి .శంకర్ శర్మ



కర్నూలు, సెప్టెంబర్ 10, మనం న్యూస్ : ఆదివారము పెద్ద మార్కెట్ కేఎంసి పార్క్ సమీపంలో లక్ష్మి నరసింహ కళ్యాణ మండపం హాల్లో టైక్వాండో చిన్నారులకు దుస్తులు పంపిణీ ఈ కార్యక్రమానికి డాక్టర్ బి .శంకర్ శర్మ టైక్వాండో క్రీడాకారులకు దుస్తులు పంపిణీ చేశారు ఆయన మాట్లాడుతూ చిన్నతనం నుంచే రోజు సాధన చేసి జిల్లా స్థాయిలో రాష్ట్రస్థాయిలో జాతీయస్థాయిలో సాధించిన క్రీడాకారులకు చదువుతోపాటు ప్రతి ఒక్కరూ క్రీడలో సాధన చేయాలని తెలియజేశారు ఆత్మ రక్షణ క్రీడా టైక్వాండో రోజు సమయం కేటాయించి శిక్షణ పొందాలని ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా జాయింట్ సె క్రెటరీ టి వెంకటేశ్వర్లు. వీరేష్. కే రోహిత్. అజయ్. ఎ. రోహి త్. టీ. తిలక్ అఖిల్ టి. కృష్ణ సాయి నందిని శ్రీలలిత అశ్వి ని.ఉదయ్ కుమార్ మధుసూదన్ లక్కీ బండారి మల్లేష్ విశ్వాస్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామమందిర నిర్మాణానికి భూమిపూజ

తొట్టంబేడు, సెప్టెంబర్ 10, మనం న్యూస్ : మండలంలోని కురవకనేరి గ్రామంలో శ్రీ రామ మందిరం నిర్మాణ భూమి పూజ కార్యక్రమం ఆదివారం ఉదయం ఘనంగా నిర్వహించారు. భూమిపూజ కార్యక్రమానికి బియ్యపు మధుసూదన్ రెడ్డి కుమార్తె బియ్యపు పవిత్ర రెడ్డి, వైసీపీ మండల నాయకులు ఉన్నం వాసుదేవ నాయుడు, మయూర్, గ్రామ సర్పంచి వెంకటేటేశ్వర్లు నాయుడులు ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు.

కార్యక్రమంలో టిటిడి ధర్మ ప్రచార పరిషత్ సభ్యులు పోతుల రా జకుమార్, ఆనందరెడ్డి, గ్రామస్తులు జీవీ కృష్ణయ్య రాజేంద్ర నాథ్, సురేష్ కుమార్ ఆనంద్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## నంద్యాల జిల్లా స్థాయి అండర్ 16 ఫుట్‌బాల్ జట్ల ఎంపిక పోటీలు





నంద్యాల ప్రతినిధి. సెప్టెంబర్ 10. మనం న్యూస్: నంద్యాల జిల్లా ఫుట్ బాల్ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక ఎస్పీజీ మైదానంలో 16 సంవత్సరాల లోపు నంద్యాల జిల్లా బాల బాలికల జట్ల ఎంపిక పోటీలు జరిగాయి. ఈ సందర్భంగా నంద్యాల జిల్లా ఫుట్ బాల్ సంఘం అధ్యక్షులు కె. ఈ. వినయసాగర్ అధ్యక్షతన జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులు, ఫుట్ బాల్ జిల్లా సంఘం గౌరవ అధ్యక్షుడు డాక్టర్ జి రవికష్ణ ముఖ్య అతిథిగా పాల్గొని పోటీలు లాంచనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా ఫుట్ బాల్ సంఘం అధ్యక్షులు వినయ సాగర్ మాట్లాడుతూ నంద్యాల జిల్లా తరపున రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనే 16 సంవత్సరాల లోపు బాల బాలికల ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నామని,16 మందితో కూడిన జట్లు ఎంపిక చేయడం జరుగుతుందని చెప్పారు. ఎంపికైన జట్లు అనంతపురంలో జరిగే 16 సంవత్సరాలలోపు రాష్ట్ర స్థాయి ఫుట్ బాల్ టోర్నమెంట్లో పాల్గొంటారని తెలిపారు.డాక్టర్ రవి కష్ణ మాట్లాడుతూ ప్రపంచంలో అత్యంత ఆదరణ కలిగిన క్రీడ ఫుట్ బాల్ అని అన్నారు. ప్రాథమిక పాఠశాల దశలోనే మంచి నైపుణ్యం కల క్రీడాకారులను ఎంపిక చేస్తే భవిష్యత్తులో మన దేశంలో ఫుట్ బాల్ క్రీడ అభివద్ధి చెందుతుందని అన్నారు. నంద్యాలలో ఒకప్పుడు ఫుట్ బాల్ క్రీడకు ఎంతో ఆదరణ ఉండేదని, తిరిగి ఈ క్రీడకు అటువంటి ఆదరణ తీసుకురావడానికి కొత్తగా ఏర్పడిన నంద్యాల జిల్లా ఫుట్ బాల్ సంఘం కషి చేయాలని కోరారు.విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా పాల్గొనాల్సిన అవసరం ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్పీజీ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్, జిల్లా ఫుట్ బాల్ సంఘం ఉపాధ్యక్షులు జెడ్.ఎస్.పి. దివాకర్, హరివరం జెడ్ పి స్కూల్ ప్రధానోపాధ్యాయులు మోహన్ రెడ్డి,నంద్యాలజిల్లా ఫుట్ బాల్ సంఘం కార్యదర్శి అనిల్ బాబు, కోశాధికారి జగదీష్ ,ఉపాధ్యక్షులు రాజు, సంయుక్త కార్యదర్శి రాజా చక్రవర్తి,నంద్యాల జిల్లా వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 120 ఫుట్ బాల్ క్రీడాకారులు, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.జిల్లా జట్టు ఎంపిక కోసం జరిగిన పోటీలలో భాగంగా ఎస్ పి జి పాఠశాల నెరవాడ కేశవరెడ్డి పాఠశాల మధ్య జరిగిన ప్రారంభ మ్యాచ్‌కు ముందు అతిథులు క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు.

## చంద్రబాబు అక్రమ అరెస్ట్‌కు నిరసనగా దీక్షలు



ఆదోని, సెప్టెంబర్ 10 మనం న్యూస్ : ఆదోనిలో తెలుగుదేశం పార్టీ ఇంఛార్జి, మాజీ ఎమ్మెల్యే మినక్షినాయుడు అధ్వర్యంలో రిలే నిరాహారదీక్షలు చంద్రబాబు నాయుడు మీద పెట్టిన అక్రమ కేసులకు నిరసనగా, ఆదొనిలోన ఎన్.టి.ఆర్ విగ్రహం దగ్గర తెలుగుదేశం శ్రేణులు నిరాహారదీక్షలు ప్రారంభించారు.దీక్ష శిబిరంలో కూర్చున్న సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు టీడీపీ శ్రేణులను మాజీ ఎమ్మెల్యే మీనక్షి నాయుడు పూల మాలవేసి అభినందనలు తెలపడం జరిగింది ఈ సందర్భంగా మీనాక్షి నాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచక పాలన సాగుతుందని తెలిపారు, 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తిపై ఈ విధంగా అక్రమ కేసులు పెట్టి సైకో ఆనందం పొందడం అది జగన్కే చెందిందని తెలిపారు, రాష్ట్రంలోని పోలీసు వ్యవస్థ కూడా జగన్ రెడ్డి సైకో నిజాన్ని సాటిస్పై చేయడంలో నిమగ్నం అయ్యిందని పేర్కొన్నారు, జగన్మోహన్ రెడ్డి తను అధికారం చేపట్టినప్పటి నుంచి చంద్రబాబు నాయుడు గారిని తెలుగుదేశం పార్టీ శ్రేణులను ఏ విధంగా ఇబ్బంది పెట్టాలో దానిపైనే దష్టి పెట్టడం జరిగింది, అంతేకానీ పాలన మీద కానీ అభివద్ధి మీద కానీ పెట్టడంలో విఫలమయ్యారు చంద్రబాబు నాయుడు గారిని అరెస్టు చేయడం చాలా దారుణమని, జగన్ రెడ్డి తన సమాధి కోసం తానే రాళ్లు మోయడం జరిగిందని పేర్కొన్నారు. ఇంకో ఆర్నెల్లలో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేసి నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అవ్వడం ఖాయమని తెలిపారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో వచ్చిన వెంటనే ఎవ్వడిని వదిలిపెట్టే ఉండదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కర్నూలు జిల్లా పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి భూపాల్ చౌదరి, కార్యకర్తలు నందమూరి అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

# రాష్ట్రమే ఒక పెద్ద జైలు

- కన్వీనర్ బెల్లంకొండ మురళి
- ప్రభుత్వ అడ్డంకులే బాబు విజయానికి సోపానాలు
- మండల మహిళా అధ్యక్షురాలు చిట్టెమ్మ



చిన్నగొట్టిగల్లు, సెప్టెంబర్ 10, మనం న్యూస్ : ప్రజలుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమే ఒక పెద్ద జైలుగా కొనసాగుతున్నదని తెలుగుదేశం పార్టీ చిన్నగొట్టిగల్లు మండల కన్వీనర్ బెల్లంకొండ మురళి ప్రభుత్వం పై ధ్వజమెత్తారు . శనివారం నంద్యాల సంఘటనలో నారా చంద్రబాబు నాయుడును అరెస్టు చేసిన వైఖరితో ప్రభుత్వంపై తెలుగుదేశం పార్టీ నాయకుల నిరసనల జ్వాలలు ఉగ్రరూపం దాల్చాయి. శనివారం,ఆదివారాలలో కూడా పార్టీ ప్రముఖ నాయకులను పోలీసులు గృహనిర్బంధ అరెస్టులు కొనసాగించారు. దీంతో పోలీసుల వైఖరి పై నిస్సహాయ స్థితిలో అసహనం వ్యక్తం చేశారు. రెండు రోజులుగా గృహనిర్బంధంలో హౌస్ అరెస్ట్ అయిన తెలుగుదేశం పార్టీ చిన్నగొట్టిగల్లు మండల మహిళా అధ్యక్షురాలు చిట్టెమ్మ మాట్లాడుతూ ఈ రాష్ట్రానికి మూడుసార్లు ముఖ్యమంత్రిగా సేవలందించిన నారా చంద్రబాబు నాయుడు తన పాలనలలో మచ్చలేని నాయకుడిగా ప్రజలకు సేవలు అందించారని ఆమె గుర్తు చేశారు. క్రమశిక్షణ, నైతిక విలువలతో పాలన చేసిన నారా చంద్రబాబు నాయుడు అధికారులలో జవాబుదారితనంను పెంచి చట్టాలను గౌరవించి ప్రజాస్వామ్య విలువలను కాపాడే వారన్నారు. కానీ నేడు ఆ పరిస్థితులు లేకుండా ఉండడంతో ప్రజలు భయాందోళనలతో పాటు అభద్రత తో కొట్టుమిట్టాడుతున్నారని అన్నారు. తెలుగుదేశం పార్టీకి రాష్ట్ర ప్రభుత్వం అడ్డుపెడుతున్న అడ్డంకులే రానున్న ఎన్నికలలో చంద్రబాబు నాయుడు విజయానికి సోపానాలుగా మారుతాయని ఆమె తన ధీమాను వ్యక్తం చేశారు. అప్పుడు తగిన మూల్యం చెల్లించుకోకతప్పదని ఆమె ఘాటుగా హెచ్చరించారు. కార్యకర్తల్లారా అధైర్య పడకండి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని ఆమె కార్యకర్తల కు భరోసానిచ్చారు. ఈ సారి చంద్రగిరి నియోజకవర్గంలో ఎమ్మెల్యే గా పులివర్తి నాని గెలుపును అడ్డుకోవడం ఎవరికీ సాధ్యం కాదన్నారు. పులివర్తి సుధా రెడ్డి చేస్తున్న నిరాహార దీక్షకు తమ సంఘీభావాన్ని తెలిపారు.

## భక్తులకు తప్పిన ప్రమాదం



మహానంది, సెప్టెంబర్ 10,మనంన్యూస్. మహానంది పుణ్యక్షేత్రంలో ఆదివారం భక్తులకు ప్రమాదం తప్పింది. తెల్లవారుజామున స్వామి వార్ల దర్శనార్థం భక్తులు లోపలికి వెళ్లారు. ధ్వజస్తంభం ఎదురుగా ఉన్న ద్వారం వద్ద పాము బల్లిని పట్టుకుని అక్కడే ఉంది. గుంపులుగా వస్తున్న భక్తులు గమనించకుండా దాటుకుంటూ కొందరు వెళ్లారు. అక్కడే విధులు నిర్వహిస్తున్న నారాయణ పామును గమనించి భక్తులను అటువైపు రాకుండా చర్యలు తీసుకున్నారు. అక్కడే విధులు నిర్వహిస్తున్న ఏజెన్సీ ఉద్యోగి విష్ణు వర్దన్ రెడ్డి అక్కడికి చేరుకుని ఎటువంటి ఇబ్బంది లేకుండా పామును బయటికి వెళ్లేలా చేసాడు. దీనితో భక్తులు యధావిధిగా ప్రధాన గోపురం మార్గం నుండి దర్శనానికి వెళ్లారు.

## కార్యకర్తకు ఆర్థిక సహాయం



మంత్రాలయం, సెప్టెంబర్ 10, మనం న్యూస్ : మండల కేంద్రమైన మంత్రాలయంలోని టిడిపి కార్యకర్త పాలు కు మంత్రాలయం టిడిపి ఇన్చార్జ్ తిక్కారెడ్డి, మండల అధ్యక్షులు పన్నగా వెంకటేష్ స్వామితో కలిసి ఆదివారం రూ. 30000 ఆర్థిక సాయం అందజేశారు. గత కొన్ని రోజులుగా అనారోగ్యానికి గురై చికిత్స చేయించుకుని ఇంటికి వచ్చిన పాలుకు ఇంటికి వెళ్లి పరామర్శించే, ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకున్నారు. అధైర్య పడవద్దని ఎల్లప్పుడూ మీ కుటుంబాన్ని అంటగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు హండే హనుమంతు ఎంపీటీసీ బోయ వెంకటేష్, నియోజకవర్గ బీసీ జనరల్ సెక్రెటరీ వట్టప్ప నరసింహ, టిడిపి నాయకులు శివ, ఏబు పాల్గొన్నారు.

## మంచినీటినీ తాగండి ఆరోగ్యాన్ని పొందండి



కర్నూలు, సెప్టెంబర్ 10, మనం న్యూస్: మంచినీరు తాగండి ఆరోగ్యాన్ని పెంపొందించుకోండిని ఈనజిక్, ఇండియా, కంగన్ వాటర్ కంపెనీ ప్రతినిధి మాల్యాద్రి వ్యాఖ్యానించారు.ఆదివారం నగరంలోని స్థానిక కిడ్స్ వరల్డ్ హాలులో మంచినీటి పై ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన వివరించారు.అనారోగ్యానికి మందులు వాడి నయం చేసుకునేది ఒకటైతే, కలుషిత నీరు తాగి పూర్తిగా దీర్ఘకాలిక రోగాల గురికావడం మరొకటి అన్నారు.త్రాగునీటిలో అల్కలైన్, పీహెచ్ ఇవ్వాల్సిన పెంచే నీటిని వాడితే వ్యాధులు రాకుండా ఆరోగ్యాన్ని పదిలం పరుచుకోవచ్చని ఆయన అన్నారు. తమ కంజన్ కంపెనీ నుంచి సరఫరా చేస్తున్న మిషన్ల నుంచి నీటిని తాగటం ద్వారా వ్యాధులు రాకుండా ఉండే అవకాశం మెం అన్నారు దీన్ని ప్రపంచ ఆరోగ్య సంస్థ గుర్తింపునిచ్చిందన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కంజన్ కర్నూల్ ప్రతినిధి శ్రీనివాస్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ బియ్యం స్వాధీనం




మహానంది, సెప్టెంబర్ 10, మనంన్యూస్: మహానంది మండల పరిధిలోని బొల్లవరం మెట్ట వద్ద అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని స్వాదీనం చేసుకున్నట్లు ఇంటిలిజెన్సీ ఎస్ ఐ హనుమంత్ తెలిపారు. ఆదివారం తెల్లవారుజామున ఏపి 4వై 8676 నెంబర్ గల ఐసర్ వాహనంలో దాదాపు 150 బస్తాల రేషన్ బియ్యాన్ని తరలిస్తుండగా అదుపులోకి తీసుకుని అరెస్టు చేసిన ట్లు తెలిపారు.విజిలెన్స్ తహసీల్దార్ వెంకట నారాయణ, స్థానిక మండల రెవెన్యూ అధికారి శ్రీనివాసరెడ్డి, విఆర్ఓ చలమయ్యలతో పంచనామా చేసి నంధ్యాల లోని ప్రభుత్వ గోడౌన్‌కు తరలించినట్లు తెలిపారు. కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## రుద్రవరం మండల స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడా పోటీలు

రుద్రవరం, సెప్టెంబర్ 10, మనం న్యూస్ : ఈనెల 12వ తేదీ మంగళవారం రుద్రవరం మండల స్థాయి పాఠశాలల అండర్ 14 అండర్ 17 బాల బాలికలకు క్రీడా ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎంఈఓ కె,కోటయ్య, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రుద్రవరం ప్రధానోపాధ్యాయులు జె.వి సుబ్బారాయుడు తెలిపారు. శనివారం వారు మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులకు కబడ్డీ,ఖోఖో, వాలీబాల్ త్రోబాల్ బాల్ బ్యాడ్మింటన్ షటిల్ బ్యాడ్మింటన్ యోగ అథ్లెటిక్స్ టెన్నికాయిట్ మొదలగు 9 క్రీడాంశాలలో టోర్నమెంట్ కమ్ సెలక్షన్స్ నిర్వహించబడతాయి అన్నారు. వ్యాయామ ఉపాధ్యాయులు తమ పాఠశాల విద్యార్థిని విద్యార్థులు ఏ క్రీడలో ఏ ఏజ్ గ్రూప్ లో పాల్గొంటారు అనే వివరాలతో ఎంట్రీ ఫామ్ తప్పనిసరిగా తీసుకొని రావలెను ప్రభుత్వ ప్రైవేటు అన్ని యాజమాన్యాల పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు ఈ సెలక్షన్లో పాల్గొనానికి అర్హులు మిడ్ డే మీల్స్ ఫార్మ్ తప్పనిసరిగా తీసుకొని రావలెను మరిన్ని వివరాలకు సంప్రదించవలసిన నంబర్లు :9490192007,9052232733.

## గ్రావెల్ వేసి రోడ్డును చదును చేయించిన వైసీపీ నాయకులు



హొళగుంద,సెప్టెంబర్ 10, హమనం న్యూస్: హొళగుంద – ఆలూరు వయా ఎల్లార్తి రోడ్డు హొళగుంద మండల కేంద్రం నుండి చిన్నహ్యేట గ్రామం వరకు రోడ్డుపై అక్కడక్కడ గుంతలు పడడంతో ప్రయాణికులకు ఇబ్బందిగా మారింది. అదేవిధంగా ప్రసిద్ధిగాంచిన ఎల్లార్తి దర్గాలకు కర్ణాటక తమిళనాడు తెలంగాణ నుండి వేలాదిమంది దర్గాకు పోవుటకు ఇదే రోడ్డుపై ప్రయాణించాల్సి ఉంటుంది. అయితే రోడ్డుపై అక్కడక్కడ గుంతలు ఉండడంతో ప్రయాణికులకు ఇబ్బందిగా మారింది. ఈ సమస్యను ప్రజలు ఎంపీపీ తనయుడు ఈసా, మండల కన్వీనర్ షఫీఉల్లా మరియు నాయకుల దష్టికి తీసుకెళ్లారు. ఆంధ్రప్రదేశ్ కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం సహకారంతో ఆదివారం నాడు పనులు ప్రారంభించి రోడ్డుపై ఉన్న గుంతలను గ్రావెలు వేసి, చదును చేశారు.అనంతరం ఎంపీపీ తనయుడు ఈసా, మండల కన్వీనర్ షఫీ ఉల్లా మాట్లాడుతూ... ప్రయాణికుల ఇబ్బందులను దష్టిలో ఉంచుకొని మంత్రి గుమ్మనూరు జయరాం ఆదేశాలతో, ఎంపిపి గ్రాంటు నిధులతో చిన్నహ్యేట గ్రామం నుంచి శగుంద మండల కేంద్రం వరకు గ్రావెల్ వేసి,చదును చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి తనయుడు ఈసా, మండల కన్వీనర్ శఫిఉల్ల, వైస్ ఎంపీపీ తనయుడు కెంచప్ప, జిల్లా వైస్ చైర్మన్ బావ శేషప్ప, ఎంపీటీసీ శివన్న. ఎంపీటీసీ షేక్షావలి, మండల కో ఆప్షన్ మెంబర్ సాయిబేష్ పాల్గొన్నారు.

## అక్కమ్మ తోట రామకృష్ణ నివాసంలో బీజేపీ జిల్లా నూతన అధ్యక్షులు

- కూనిగిరి నిలకంఠకు సన్మానం చేసిన రామకష్ణ



కౌతాళం, సెప్టెంబర్ 10, (మనం న్యూస్): ఆదివారం రోజున కౌతాళం మండల కేంద్రంలోని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు అక్కమ్మ తోట రామకృష్ణ నివాసానికి కర్నూలు జిల్లా బిజెపి నూతన అధ్యక్షులు కునిగిరి నీలకంఠ రావడం జరిగింది కునిగిరి నీలకంఠకి శాలువా మరియు పూలమాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన అక్కమ్మ తోట రామకృష్ణ, బిజెపి నాయకులు నాగిరెడ్డి తదితరులు శుభాకాంక్షలు తెలపడం జరిగింది.

## ముగిసిన 48 వ రాష్ట్ర స్థాయి యోగాసన పోటీలు

- ఓవరాల్ ఛాంపియన్‌గా విశాఖపట్నం జట్టు, రెండవ స్థానంలో కర్నూలు జట్టు, మూడవ స్థానంలో కృష్ణ జట్టు నిలిచాయి



కర్నూలు, సెప్టెంబర్ 10 మనం న్యూస్ : యోగ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ యోగ అసోసియేషన్ కర్నూలు జిల్లా సంయుక్తా ఆధ్వర్యంలో గత రెండు రోజులుగా జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఇండోర్ స్టేడియంలో జరిగిన 48వ రాష్ట్ర స్థాయి యోగాసనా పోటీలు ముగిశాయి. పోటీల ఓవరాల్ ఛాంపియన్ గా విశాఖపట్నం జిల్లా 67 పాయింట్స్‌తో నిలువగా, రెండవ స్థానంలో (రన్నర్ ఆఫ్ ఛాంపియన్‌గా) కర్నూలు జిల్లా జట్టు, మూడో స్థానంలో 52 పాయింట్లు కష్ణా జిల్లా జట్టు నిలిచాయని రాష్ట్ర యోగా సంఘం చైర్మన్ లక్ష్మీకాంత్ రెడ్డి రాష్ట్ర యోగా సంఘం ప్రధాన కార్యదర్శి తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం ఇండోర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమానికి పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి, 41 వ వార్డు కార్పొరేటర్ శ్వేతా రెడ్డి,స్పోర్ట్స్ మాజీ డైరెక్టర్ రవీంద్రనాథ్, వెంకటేశ్వర రైస్ మిల్ ఓనర్ భాస్కర్ రెడ్డి, ముఖ్య అతిథిలుగా హాజరై గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా కాటసాని రామ్ భూపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి క్రీడా స్ఫూర్తిని అలవర్చుకొని పోటీల్లో రాణించాలని అన్నారు. స్నేహభావాన్ని అలవర్చుకొని క్రీడా స్ఫూర్తిని పెంపొందించుకొని రానున్న పోటీల్లో విజేతలుగా నిలవాలని ఆకాంక్షించారు. అనంతరం రాష్ట్ర యోగ సంఘం ప్రధాన కార్యదర్శి అవినాష్ శెట్టి మాట్లాడుతూ సబ్ జూనియర్స్ జూనియర్ బాల, బాలికలు నవంబర్ 23 నుంచి 26 వరకు అస్సాం రాష్ట్రం గౌహతిలో జరగబోయే 48వ జాతీయ స్థాయి యోగాసనా పోటీల్లో ఆంధ్రప్రదేశ్ తరపున ప్రాతినిధ్యం వహిస్తారు అన్నారు.రాష్ట్ర యోగ సంఘం సభ్యులు మురళీకష్ణ,వెంకట్, చంద్రశేఖర్, డాక్టర్ రామారావులు పాల్గొన్నారు.



# చంద్రబాబుకు ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేకనే అరెస్ట్

- నంద్యాల అభివృద్ధిపై చర్చకు సిద్ధమా అని సండే ఎమ్మెల్యేకు సవాల్
- దీక్షలను ప్రారంభించిన మాజీ మంత్రి ఫరూక్, మాజీ ఎమ్మెల్యే భూమా, మాజీ విత్తనాభివద్ధి సంస్థ చైర్మన్ ఎవి





నంద్యాల ప్రతినిధి. సెప్టెంబర్ 10, మనం న్యూస్: ప్రజల్లో మాజీ ముఖ్యమంత్రి, టిడిపి అధినేత చంద్రబాబు నాయుడుకు వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేకనే అరెస్ట్ చేసినట్లు నంద్యాల టిడిపి ఇంఛార్జి మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి ఆరోపించారు. నంద్యాల ఖలీల్ టాకీస్ ఆవరణలో నిర్వహించిన రిలే నిరాహార దీక్షలను మాజీ మంత్రి, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు ఎన్ఎండి ఫరూక్, మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు ఎవి సుబ్బారెడ్డి,నంద్యాల జిల్లా అధ్యక్షుడు మల్లెల రాజశేఖర్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో చంద్రబాబు నాయుడుపై ఆదరణ పెరుగుతుందని, ఆయన సభలకు వస్తున్న జనాన్ని చూసి వైకాపా నాయకులు అక్రమంగా చంద్రబాబును అరెస్ట్ చేశారని ఆరోపించారు. చంద్రబాబు మహిళలకు ప్రకటించిన పథకాలు మూడు సిలిండర్లు ఉచితంగా ఇవ్వడం, ఉచిత బస్ ప్రయాణం తదితర పథకాలపై మహిళల్లో పెద్ద ఎత్తున ఆదరణ లభించిందని, రాష్ట్ర వ్యాప్తంగా మహిళలు పెద్ద సంఖ్యలో ఆయన సభలకు బ్రహ్మారథం పడుతున్నారని, దీంతో కక్షపూరితంగా సీఎం జగన్ తప్పుడు కేసుల్లో అక్రమంగా చంద్రబాబు నాయుడును అరెస్ట్ చేయడం జరిగిందని ఆరోపించారు. నంద్యాలలో జరిగిన బహిరంగ సభలో జనాలు వేలల్లో పాల్గొనగా సండే ఎమ్మెల్యే శిల్పా రవి అవగాహనారాహిత్యంతో మాట్లాడుతున్నారని, నంద్యాల అభివద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధమా అని ఆయన సవాల్ విసిరారు. నంద్యాలలో టిడిపి చేసిన అభివృద్ధి పనులకే వాళ్ళు ప్రారంభోత్సవాలు చేస్తున్నారని, కొత్త పనులు ఏమయినా చేశారా అని ప్రశ్నించారు. బాబు తిరిగి ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రం బాగుపడుతుందని, రాష్ట్రం అభివద్ధి చెందుతుందన్నారు. చంద్రబాబును అరెస్ట్ చేసినంత మాత్రాన టిడిపి కార్యకర్తలు, నాయకులు భయపడతారని అనుకుంటే అది వారి భ్రమేనని, రెట్టంపు ఉత్సాహంతో టిడిపి నాయకులు, కార్యకర్తలు పని చేస్తారన్నారు. టిడిపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రిలే నిరాహార దీక్షలను భూమా బ్రహ్మానందరెడ్డి, ఫరూక్, ఏవిలు పూలమాలలు వేసి దీక్షలను ప్రారంభించారు. ఈ దీక్షలో పాల్గొన్న వారు పార్లమెంట్ కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ ,పట్టణ అధ్యక్షుడు ఖాలీల్, కౌన్సిలర్ జైనబీ,శ్రీదేవి,టిడిపి రాష్ట్ర కార్యదర్శులు రామచంద్రరావు, కౌన్సిలర్లు,వార్డ్ ఇంచార్జి లు టిడిపి నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసన దీక్ష





కర్నూలు, సెప్టెంబర్ 10. మనం న్యూస్ : కర్నూలు నగరంలోని దర్గా చౌక్ (శ్రీ క్రిష్ణ దేవరాయ సర్కిల్, గౌరు గోపాల్ ఆసుపత్రి ఎదురుగా) జిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు, యం.యల్.సి బి.టి.నాయుడు ఇతర నాయకులు నిరాహార దీక్షకు కూర్చోవడం జరిగింది.కార్యక్రమంలొ రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు, రాష్ట్ర పార్టీ కార్యదర్శులు వై.నాగేశ్వరరావు యాదవ్, పి.జి.నరసిమ్హులు యాదవ్, పోతురాజు రవి కుమార్ రాష్ట్ర అనుబంధ కమిటీ సభ్యులు జె.తిరుపాల్ బాబు, నంది మధు, పరమేశ్, సంజీవ లక్ష్మి, దాశెట్టి శ్రీనివాసులు, గోపీనాథ్ యాదవ్, సోమిశెట్టి నవీన్, ఎల్లప్ప, సుభాష్ చంద్ర బోస్, కార్పొరేటర్లు జక్రియా అక్సారి, రమణమ్మ, పార్లమెంట్ అనుబంధ కమిటీ అధ్యక్షులు యస్.అబ్బాస్, కె.ఇ.జగదీశ్, ముంతాజ్, జేంస్, పి.హనుమంతరావు చౌదరి, వై.నరసిమ్హులు, సత్రం రామక్రిష్ణుడు, సుకన్య, లక్ష్మి దేవి, చంద్రకాంత్, గున్నా మార్క్, మొతిలాల్, మాధవస్వామి, రమణ, సుందర్ రాజ్, అఖిల్, వినోద్, బేస్త శ్రీనివాసులు, ప్రభాకర్, దశరథ నాయుడు, గణేశ్, కిరణ్, రామాంజనేయులు, ఎల్లా గౌడ్, నాగేశ్వర రావు మొదలగు వారితో పాటు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.అనంతరం నాయకులు మాట్లాడుతూ నీతి నిజాయితీ గల నాయకుడిగా దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడును సిఐడి పోలీసులు అక్రమంగా అరెస్టు చేసి వేధిస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత సైకో సీఎం ప్రతిపక్ష నాయకులను వేధించడమే లక్ష్యంగా పరిపాలన సాగిస్తున్నారని వివరించారు. ఈ నాలుగు సంవత్సరాల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పరిపాలనలో ప్రతిపక్ష నాయకులను ఎంతోమందిని అరెస్టు చేసి వేధించారని, చివరకు తమ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును కూడా వేధించి ఆనందించేందుకే సిఐడిచే అక్రమంగా అరెస్టు చేయించారని ఆరోపించారు. అక్రమ ఆస్తుల కేసుల్లో జైలుకు వెళ్లి బెయిల్‌పై ఉన్న వ్యక్తులు కూడా సుదీర్ఘ రాజకీయ జీవితంలో ఎలాంటి అవినీతి మచ్చలేని తమ నాయకుడి పై రాజకీయ కక్ష సాధింపు ధోరణితో అరెస్టు చేసి వేధించడాన్ని ప్రజలందరూ గమనిస్తున్నారని, తగిన సమయంలో బుద్ధి చెబుతారని అన్నారు. స్కిల్ డెవలప్మెంట్ కు సంబంధించిన కేసులో అక్రమంగా అరెస్టు అయిన తమ పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు కడిగిన ముత్యంలా కేసు నుంచి బయటకు వస్తారని వారు దీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పరిపాలనలో అభివద్ధి అన్న మాటే లేదని, ప్రతిపక్షాలను వేధించడమే లక్ష్యంగా పరిపాలన కొనసాగుతుందని అన్నారు .టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడుపై కేసు ఎత్తివేసే వరకు తమ పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

## వై.సీతారామరెడ్డికి, వై.ప్రదీప్ రెడ్డికి సన్మానం చేసిన వైస్ సర్పంచ్ నాగేష్





కౌతాళం సెప్టెంబర్ 10(మనం న్యూస్) :ఎక్కడ ప్రజలకు సమస్య వచ్చిన మేమున్నామంటూ ముందుకు నడిపిస్తున్న మంత్రాలయం ఎమ్మెల్యే వై బాలనాగరెడ్డి వారి కుటుంబానికి జిల్లాలోనే ప్రత్యేకత. తిరుమల తిరుపతి పుణ్యక్షేత్రమైన దేవాలయంలో పాలక మండల సభ్యులుగా ఎంపికైన ''వై సీతారామ రెడ్డికి ఇవే మా హదయపూర్వక శుభాకాంక్షలు అని ఇంక ముందు ముందు మంచి పదవులు పొందాలని కౌతాళం మండలం నదిచాగి ఉప సర్పంచ్ నాగేష్,డి. మారెప్ప,చాకలి వీరయ్య, చాకలి రాజా,వార్డు మెంబర్ సి. హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టుకు నిరసనగా సామూహిక నిరాహార దీక్షలు

- టిడిపి నాయకుల దీక్షకు సంఘీభావం తెలిపిన కేఈ ప్రభాకర్, కోట్ల సూర్య ప్రకాష్ రెడ్డి





పత్తికొండ, సెప్టెంబర్ 10, మనం న్యూస్: మా జీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయు డు కడిగిన ముత్యములా బయటికి వస్తాడ ని కోట్ల సూర్య ప్రకాష్ రెడ్డి ప్రభాకర్ పత్తి కొండ నియోజకవర్గం ఇన్చార్జి కేఈ శ్యామ్ కుమార్ లు ఆశాభావం వ్యక్తం చేశారు మా జీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా నియోజకవర్గ కేంద్రమైన పత్తికొండ పట్టణంలోనే నాలుగు స్తంభాలా కూడలి నందు టిడిపి నాయకు లుకార్యకర్తలు ఆయనకు మద్దతుగా ఆది వారం శాంతియుతంగా సామూహిక నిరా హార దీక్షలుకే ఈ శ్యామ్ బాబు ఆధ్వర్యం లో చేపట్టారు.అనంతరం ఎపి మాజీ మంత్రి



కే ఈ ప్రభాకర్,కేంద్ర మాజీ మంత్రి కోట్ల సూర్య ప్రకాష్ రెడ్డి,టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి శ్యామ్ బాబు లు మాట్లాడుతూ తమ నా యకుడు చంద్రబాబు నాయుడును అక్ర మంగా అరెస్టు చేయడం హెమమైనా చర్య అన్నారు.అక్రమ అరెస్టుకు నిరసనగా టిడిపి నాయకులు కార్యకర్తలు శాంతియుతంగా సామూహిక నిరాహార దీక్షలు చేపట్టడం జరి గిందన్నారు.ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చంద్రబాబును రాజకీయంగా ఎదుర్కోలేక రాజకీయ కక్షతో అన్యాయంగా అక్రమ అరె స్టు చేయించడం సమంజసం కాదన్నారు చంద్రబాబు నాయుడు చేపట్టిన సభలు స మావేశాలు, తమ యువ నాయకుడు నారా లోకేష్ చేపట్టిన పాదయాత్రలో స్వచ్ఛందంగా తరలివస్తున్న ప్రజలను చూసి ఓర్వ లేక జగన్మోహన్ రెడ్డి ఆడుతున్న రాజకీయ డ్రామా అని వారన్నారు చంద్రబాబు నాయు డుని అక్రమ అరెస్టులకు భయపడడని ఆ యన బెయిల్ పై బయటికి రావడం ఖాయమని వారు అన్నారు రానున్న రోజుల్లో వై సీపీ ప్రభుత్వానికి సీఎం జగన్మోహన్ రెడ్డికి వైసిపి నాయకులకు ప్రజలే తగిన గుణపా ఠం చెప్తారని ఎద్దేవా చేశారు.అలాగే సిపిఐ. సిపిఎం వివిధ ప్రజాసంఘాల నాయకులు కేఈ.శ్యామ్ కుమార్ చేస్తున్న దీక్షకు మద్ద తు తెలిపారు.ఈ కార్యక్ర మంలో టిడిపి జిల్లా నాయకులు సాంబశివారెడ్డి,ఎస్సీసెల్ రాష్ట్ర ఉపాధ్య క్షులు ముత్యాల తిరుపాలు.బి సి సెల్ రాష్ట్ర అధ్యక్షులు రామానాయుడు. మాజీ జెడ్పీ చైర్మన్ బత్తిన వెంకటరాముడు, బత్తిన లోకనాథ్.రాష్ట్ర ఎస్టీ సెల్ నాయకు లు సోమ్లా నాయక్.మనోహర్ చౌదరి సురే ష్.తిమ్మయ్య చౌదరి. చక్రాల రాజు. కడవ ల సుధాకర్,తిరుపాల్ నాయుడు,ధనుంజ య గౌడ్, బిటి గోవిందు,మహిళలు నాయ కురాలు ఈరమ్మ, టిడిపి నాయకులు కార్య కర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలలోని సమస్యల పరిష్కారానికి కృషి : డీసీవో



జూపాడు బంగ్లా, సెప్టెంబర్ 10, (మనం న్యూస్) : జూపాడు బంగ్లా మండలంలోని గురుకుల పాఠశాలలో సమస్యల పారష్కరానికి కషి చేస్తానని డిసిఓ శ్రీదేవి అన్నారు. ఆమె ఆదివారం మండల కేంద్రంలోని డా. బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలను సందర్శించి, విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం ఏర్పాటు చేశారు.ముందుగా ఆమె దస్త్రాలను పరిశీలించారు. అనంతరం డిజిటల్ తరగతి గదిని తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న సౌకర్యాల గురించి ఆరా తీశారు. పాఠశాల సిబ్బంది స్థానికంగా ఉండటం లేదని, మెనూ పాటించడం లేదని స్థానికులు ఆమె దృష్టికి తీసుకువచ్చారు. పాఠశాలలో తమ పిల్లలకి ఇంకా ఏమైనా ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. విద్యార్థులకు ఏ ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని ఆమె పాఠశాల సిబ్బందికి సూచించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సిబ్బంది విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఘనంగా ఐలమ్మ వర్ధంతి వేడుకలు



జూపాడు బంగ్లా, సెప్టెంబర్ 10, (మనం న్యూస్) :జూపాడు బంగ్లా మండల కేంద్రంలోని వెంకటేశ్వర స్వామి దేవాలయం ఆవరణం నందు రజకుల సమావేశం జరిగింది ఈ సమావేశంలో తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమం నిర్వహించబడినది ఈ కార్యక్రమానికి రజక సంఘాల సీనియర్ నాయకులు బస్తిపాటి మౌలాలి మండల రజక సంఘం అధ్యక్షులు సి రామాంజనేయులు అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు డాక్టర్ ఎర్రన్న బన్నూర్ రవి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రజకులు పాల్గొని ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలతో అలంకరించి పుష్పాభిషేకం చేయడం జరిగింది ఈ సందర్భంగా కుల సంఘాల నాయకులు మాట్లాడుతూ ఐలమ్మ పోరాట పటిమను జాతి ఉన్నత్యము కొరకు ఆత్మ గౌరవం మనుగడ కొరకు పోరాటాలు పురుషులతోపాటు సమానంగా స్త్రీలు కూడా చేయగలరని నిరూపించిన ధీరురాలు భూస్వాముల గుండెల్లో గుబులు రేకెత్తించిన దిశాలి 1940 నుండి 50 సంవత్సరాల మధ్య కాలంలో నల్గొండ జిల్లాలో పోరాటాలు కొనసాగినాయని తెలిపారు ఐలమ్మ 1985 సెప్టెంబర్ నెల పదవ తేదీన పరమప దించినారు ఈమె జీవిత కాలంలో తన కుటుంబ సభ్యుల తో పాటు ఆమె ఎన్నో సమస్యలు ఎదుర్కొన్నారు జైలుకు వెళ్లారు రాజాకారులతోను దొరలతోనూ పోరాడి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతిగా మిగిలారు పండించిన పంటలు పండించిన వారికి చెందాలని పోరా డిన వీరవనిత ఐలమ్మ వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కష్టాపురంలో ఓరుగంటి సాయిలు మల్లమ్మ దంపతులకు పదిమంది సంతానంలో నాలుగో సంతానంగా ఐలమ్మ జన్మించారు నల్గొండ జిల్లా పాలకుర్తి గ్రామం చిట్యాల నరసయ్యతో 14 సంవత్సరాల వయసులోనే వివాహం చేసుకున్నారు ఈమెకు ఐదుగురు కుమారులు ఒక కూతురు ఉన్నారు కార్యక్రమంలో మండలంలోని రజకులంతా పాల్గొనడం జరిగింది.

## శ్రీ మఠంలో కర్నాటక హైకోర్టు న్యాయమూర్తులు



మంత్రాలయం, సెప్టెంబర్ 10, (మనం న్యూస్) : మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి దర్శనార్థం కర్నాటక రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ హేమలేఖ, జస్టిస్ వెంకటేష్ నాయక్, జస్టిస్ రాజేష్ రాయ్ ఆదివారం వచ్చారు. ఏకాదశి కావటంతో మఠం జోనల్ మేనేజర్ శ్రీపతి ఆచార్, సహాయ మేనేజర్ ఐపి నరసింహ మూర్తి వారికి సాధారణ స్వాగతం పలికారు. ముందుగా వారు గ్రామ దేవత శ్రీ మంచాలమ్మను దర్శించుకుని, శ్రీ రాఘవేంద్ర స్వామి నిజమూల బృందావనాన్ని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్ర మంలో ఎమ్మిగనూరు డీఎస్పీ సీతారామయ్య, ఎస్ఐ వేణుగో పాల్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

# మ్యాచ్ ఆగిన తర్వాత.. బుమ్రాకు గిఫ్ట్ ఇచ్చిన షహీన్..



భారత్, పాకిస్తాన్ మధ్య జరుగుతున్న ఆసియా కప్ సూపర్-4 మ్యాచ్ వాయిదా పడింది. కొలంబోలోని ప్రేమ దాస స్టేడియం వేదికగా ఈ మ్యాచ్ జరుగుతున్న సంగతి తెలిసిందే. వర్షం ఆగినట్లే ఆగి మళ్లీ మొదలవడంతో ఈ మ్యాచ్ను రిజర్వ్ డేలో కొనసాగించాలని అంపైర్లు నిర్ణయిం చారు. దీంతో రెండు జట్ల ఆటగాళ్లు విశ్రాంతి తీసుకు నేందుకు రెడీ అయ్యారు. ఈ సందర్భంగా పాక్ స్టార్ పేసర్ షహీన్ అఫ్రిదీ చేసిన పని నెట్టింట వైరల్ అవుతోంది. మ్యాచ్ ఆగిపోవడంతో రెండు జట్ల సభ్యులు హోటల్కు తిరిగి వెళ్లిపోయేందుకు రెడీ అయ్యారు. దీంతో బ్యాగులు సర్దుకొని వెళ్తున్న బుమ్రాను అఫ్రిదీ పిలిచాడు. అతనికి ఒక గిఫ్ట్ ఇచ్చాడు. ఆసియా కప్ గ్రూప్ దశలో పాక్తో మ్యాచ్ తర్వాత బుమ్రా తండ్రయిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే బుమ్రాకు కంగ్రాట్స్ చెప్పిన అఫ్రిదీ.. అతనికి గిఫ్ట్ ఇచ్చి కౌగిలించుకొని వెళ్లాడు. దీనికి సంబంధించిన వీడియో ఇప్పుడు తెగ వైరల్ అవుతోంది. అఫ్రిదీ చేసిన పని చాలా బాగుందని, ఆటగాళ్ల మధ్య స్పోర్ట్స్మెన్షిప్ ఇలాగే ఉండాలని అందరూ మెచ్చుకుంటున్నారు. బుమ్రా కూడా ఈ వీడి యోలో చాలా సంతోషంగా కనిపించాడు. ఇక ఈ మ్యాచ్లో టాస్ గెలిచిన పాకిస్తాన్ కెప్టెన్ బాబర్ ఆజమ్ ముందుగా బౌలింగ్ ఎంచుకున్న సంగతి తెలిసిందే. దీంతో బరిలో దిగిన టీమిండియా ఓపెనర్లు రోహిత్ శర్మ (56), శుభ్మన్ గిల్ (58) ఇద్దరూ కూడా అద్భుతంగా ఆడారు. పాక్ పేసర్లపై వీళ్లిద్దరూ ఎదురుదాడి చేయడంతో భారత్కు మంచి ఆరంభం దక్కింది. కానీ వరుస ఓవర్లలో వీళ్లిద్దర్నీ పెవిలి యన్ చేర్చిన పాకిస్తాన్.. భారత్పై ఒత్తిడి పెంచింది. ఇలాంటి సమయంలో క్రీజులోకి వచ్చిన విరాట్ కోహ్లీ, కేఎల్ రాహుల్ ఇద్దరూ నెమ్మదిగా ఆడుతూ ఇన్నింగ్స్ నిర్మించే ప్రయత్నం చేశారు. వాళ్లిద్దరూ ఈ పనిలో ఉండగానే వర్షం మొదలైంది. వర్షం పెద్దది అవడంతో అంపైర్లు మ్యాచ్ ఆపేశారు. ఆ తర్వాత కాసేపు భారీ వర్షం పడటంతో మైదానంలో కొన్ని చోట్ల గ్రౌండ్ చిత్తడిగా తయారైంది. దీన్ని ఆరబెట్టేందుకు గ్రౌండ్ స్టాఫ్ చాలా కష్టపడ్డారు. కానీ మళ్లీ భారీ వర్షం మొదలవడంతో ఇక మ్యాచ్ను ఆ రోజుకు ఆపేయాలని అంపైర్లు డిసైడ్ అయ్యారు. రిజర్వ్ డే నాడు మిగతా మ్యాచ్ జరగనుంది. ఆ మరుసటి రోజునే భారత్, శ్రీలంక మ్యాచ్ ఉండటంతో.. రిజర్వ్ డే వల్ల భారత జట్టుకే నష్టం ఎక్కు వగా జరిగే అవకాశం ఉంది.

## ఇదేం బ్యాటింగ్ అయ్యా?..



పాక్తో మ్యాచ్లో భారత ఓపెనర్లు అద్భుతంగా ఆడారు. గ్రూప్ దశలో తమను ఇబ్బంది పెట్టిన బౌలర్లను ఈ మ్యాచ్లో రోహిత్, గిల్ ఒక ఆట ఆడుకున్నారు. ముఖ్యం గా రోహిత్ అద్భుతంగా ఆడాడు. ఆరంభంలో చాలా నిదానంగా ఆడిన రోహిత్ ఇన్నింగ్స్ చాలా మంది ఫ్యాన్స్కు బోర్ కొట్టించింది. ఒకానొక సమయంలో 26 బంతుల్లో కేవలం 10 పరుగులే చేశాడీ స్టార్ ఓపెనర్. అదే సమ యంలో గిల్ మాత్రం 13 బంతుల్లోనే 25 పరుగులు చేశా డు. దీంతో గిల్ ఆడినంత వేగంగా కూడా రోహిత్ ఆడటం లేదని, పాక్ పేసర్లను సరిగా ఎదుర్కోలేక పోతున్నాడని కొందరు అనుకున్నారు. గిల్ హాఫ్ సెంచరీ అయ్యే వరకు కూడా రోహిత్ చాలా నెమ్మదిగానే ఆడాడు. దీంతో అతని అభిమానులు కూడా ఇదేంట్రా రోహిత్ ఇలా ఆడుతు న్నాడు? అనుకున్నారు. ఇక గిల్ హాఫ్ సెంచరీ అవ్వగానే రోహిత్ గేర్ మార్చాడు. ముఖ్యంగా పాకిస్తాన్ వైస్ కెప్టెన్ షాదాబ్ ఖాన్ బౌలింగ్లో ఏకంగా మూడు సిక్సర్లు, రెండు ఫోర్లతో చుక్కలు చూపించాడు. తను ఆడిన మొదటి 26 బంతుల్లో పది పరుగులే చేసిన రోహిత్.. ఆ తర్వాత ఆడిన 22 బంతుల్లో 46 పరుగులు పిండుకున్నాడు. ఇలా రోహిత్ ఎదురుదాడి చేయడంతో పాక్ బౌలర్లకు ఏం చేయాలో కూడా అర్థం కాలేదు. అదే జోరులో మరో భారీ షాట్ ఆడబోయిన రోహిత్.. 49 బంతుల్లో 56 పరుగుల వద్ద పెవిలియన్ చేరాడు. ఇలా రోహిత్ గేరు మార్చడం చూసిన ఫ్యాన్స్ అతనికి దాసోహం అంటున్నారు. గేర్లు మార్చడంలో లంబోర్ఘినీ కారు కన్నా రోహిత్ ఫాస్ట్ అంటూ జోకులేస్తు న్నారు. టెస్టు ఇన్నింగ్స్ నుంచి సడెన్గా టీ20 ఇన్నింగ్స్ ఆడే స్తున్నాడంటున్నారు. పాక్ వైస్ కెప్టెన్కు చుక్కలు చూపిం చాడని మెచ్చుకుంటున్నారు.

# భారత్, పాకిస్థాన్ సూపర్ 4 మ్యాచ్ రద్దు..



## నేడు యథావిధిగా 50 ఓవర్ల ఆట

ఆసియా కప్లో భారత్, పాకిస్థాన్ సూపర్ 4 మ్యాచ్ కోసం ఎదురు చూసిన అభిమానులకు వరుణుడు షాకిచ్చాడు. వాన ఎంతకూ తగ్గకపోవడంతో అంపైర్లు మ్యాచ్ను రద్దు చేశారు. అయితే.. నేడు రిజర్వ్ ఉండడంతో 50 ఓవర్ల ఆటకు అవకాశం ఉంది. భారత జట్టు 24.1వ ఓవర్తో యథావిధిగా ఇన్నింగ్స్ కొన సాగించనుంది. వర్షం తగ్గడంతో 8:30 నిమిషాలకు అంపైర్లు పిచ్ను పరిశీలించడానికి వెళ్లారు. అప్పటికే గ్రౌండ్ సిబ్బంది ఫ్యాన్లతో పిచ్, ఔట్ ఫీల్డును ఆరబెట్టేందుకు తీవ్రంగా ప్రయత్నిం చారు. కానీ, ఆలోపే మళ్లీ చినుకులు మొదలయ్యాయి. దాంతో, అంపైర్లు ఇరుజట్ల కెప్టెన్లతో మాట్లాడి మ్యాచ్ రద్దు చేశారు. నేడు మధ్యాహ్నం 3 గంటలకు ఇదే స్టేడియంలో 50 ఓవర్ల ఆట కొనసాగనుంది. కొలంబోలోని ప్రేమదాస స్టేడియంలో భారత ఇన్నింగ్స్ ధాటిగా సాగుతున్న సమయంలో మ్యాచ్కు వరుణుడు అంతరాయం కలిగించాడు. 24.1వ ఓవర్ సమయంలో వాన మొదలైంది. అప్పటికీ భారత్ 147/2 తో పటిష్ట స్థితిలో ఉంది. విరాట్ కోహ్లీ(8), కేఎల్ రాహుల్(17) ఆడుతున్నారు. టాస్ ఓడి బ్యాటింగ్కు దిగిన టీమిండియాకు ఓపెనర్లు రోహిత్ శర్మ(56 : 49 బంతుల్లో 6 ఫోర్లు, 4 సిక్సు), శుభ్మన్ గిల్(58 : 52 బంతుల్లో 10 ఫోర్లు) శుభా రంభం ఇచ్చారు. పాక్ పేస్ త్రయాన్ని ఉతికారేస్తూ బౌండరీలతో విరుచుకుపడ్డారు. వీళ్ల ధాటికి భారత్ 15 ఓవర్లలోనే 115 రన్స్ కొట్టింది. అయితే.. షాదాబ్ ఖాన్ ఓవర్లో భారీ షాట్ ఆడిన రోహిత్ ఔటయ్యాడు. ఆ తర్వాత షాహీన్ ఆఫ్రీదీ ఓవర్లో అఘా సల్మాన్ చేతికి క్యాచ్ ఇచ్చి గిల్ వెనుదిరిగాడు. దాంతో, 124 పరుగుల వద్ద ఇండియా రెండో వికెట్ కోల్పోయింది. అనంతరం కోహ్లీ, రాహుల్ మరో వికెట్ పడకుండా జాగ్రత్తగా ఆడారు.




## కాబోయే భర్తకి అలాంటి క్వాలిటీస్ ఉండాలట!



తెలుగులో ఎప్పుడు ఏ సినిమా హిట్ అవుతుందనేది చెప్పలేం. అలా కొన్నాళ్ల ముందు ఎలాంటి అంచనా ల్లేకుండా థియేటర్లలోకి వచ్చి, బీభత్సం సృష్టించిన మూవీ అంటే గుర్తొచ్చేది 'బేబి'నే. ప్రస్తుతం ట్రెండ్ కి తగ్గట్లు తీసిన ఈ ట్రాయాంగిల్ లవ్స్టోరీ.. యువతకి పిచ్చి పిచ్చిగా నచ్చేసింది. హీరోయిన్ వైష్ణవి చైతన్య ఒక్కసారిగా ఫేమస్ అయిపోయింది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. తన పెళ్లిపై కామెంట్స్ చేసింది. యూట్యూ బర్గా కెరీర్ ప్రారంభించి పలు షార్ట్ ఫిల్మ్స్, ఆల్బమ్ సాంగ్స్తో గుర్తింపు తెచ్చుకున్న వైష్ణవి చైతన్య.. 'బేబి' సినిమాతో హీరోయిన్ అయిపోయింది. ఈమె నటనకిగానూ అద్భు తమైన ప్రశంసలు దక్కాయి. ప్రస్తుతం కొత్త ప్రాజెక్టులు చేసే బిజీలో ఉన్న ఈమె.. తాజాగా ఓ యూట్యూబ్ ఛానెల్ ఇంటర్వ్యూలో పాల్గొంది. తన కెరీర్, సినిమా కష్టాలు అన్ని చెప్పింది. అయితే కాబోయే భర్తకి ఉండాల్సిన క్వాలిటీస్ గురించి చెప్పడం ఆసక్తికరం గా అనిపించింది. 'నాకు కాబోయే భర్త గురించి పెద్దగా అంచనాలు అయితే పెట్టుకోవడం లేదు. ఆస్తిపాస్తులు ఏం లేకపోయినా, అందంగా లేకపోయినా నాకు ఎలాంటి ఇబ్బంది లేదు. మంచి మనసు ఉంటే చాలు' అని వైష్ణవి చైతన్య చెప్పుకొచ్చింది. అయితే ఈ కాలంలో ఇలాంటి క్వాలిటీ ఉన్న అబ్బాయిలంటే చాలా వెతకాల్సి ఉంటుందని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు.

మనం సినిమా
manamcinema




## మెగా 157పై ఇంట్రెస్టింగ్ అప్‌డేట్‌ను షేర్ చేసిన వశిష్ఠ

మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా, బింబిసార ఫేమ్ దర్శకుడు వశిష్ట మల్లిడి, లెజెండరీ నటుడితో కూడిన కొత్త చిత్రానికి సంబంధించి ఒక ముఖ్యమైన ప్రకటన చేశారు. ఇంకా టైటిల్ పెట్టని ఈ సినిమా మరోసారి అందరి దృష్టిని ఆకర్షించింది. మెగా 157 చిత్రానికి సంబంధించిన ప్రీ ప్రొడక్షన్ పనులు ప్రారంభమైనట్లు దర్శకుడు వశిష్ట సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు. ఈ అప్డేట్తో పాటు, అతను చిరంజీవి మరియు మెగా 157 టీమ్తో కలిసి ఉన్న చిత్రాన్ని షేర్ చేశారు. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్, సోషియో ఫాంటసీ డ్రామాగా తెరకెక్కుతోంది. యూవీ క్రియేషన్స్ పతాకంపై నిర్మిస్తున్న ఈ చిత్రానికి ఆస్కార్ అవార్డు గ్రహీత ఎంఎం కీరవాణి సంగీతాన్ని అందిం చనున్నారు. ఈ ప్రాజెక్ట్కు సంబంధించిన మరిన్ని వివరాలు త్వరలో వెల్లడి కానున్నాయి.

# మహానటి బాలీవుడ్ ఎంట్రీ..

ఇంట గెలిచి రచ్చ గెలవడం స్టార్ హీరోయిన్లకు వెన్నతో పెట్టిన విద్యగా మారింది. మన భాషలో హిట్ అందుకున్నాక పరభాషలో కూడా హిట్ అందుకోవడానికి రెడీ అవుతున్నారు. ఒక భాషలో స్టార్ హీరోయిన్‌గా పేరు తెచ్చుకున్నాక మరో భాషలో ఎంట్రీ ఇచ్చి అక్కడ సైతం హిట్స్ ఇచ్చి పాన్ ఇండియా హీరోయిన్స్‌గా మారుతున్నారు. ప్రస్తుతం ఉన్న స్టార్ హీరోయిన్లందరూ ఇంట గెలిచి రచ్చ గెలిచినవారు కొంతమంది.. అయితే రచ్చ గెలిచి ఇంట గెలిచినవారు మరికొందరు. ఇక ఇప్పుడు ఇంట గెలిచిన ఒక హీరోయిన్ రచ్చ గెలవడానికి బయలుదేరింది. ఆమె మహానటి కీర్తి సురేష్. ఈ ఏడాది దసరా సినిమాతో భారీ బ్లాక్ బస్టర్ హిట్టు అందుకున్న కీర్తి సురేష్ తాజాగా బాలీవుడ్ ఎంట్రీ ఇవ్వనున్నట్లు వార్తలు విని పిస్తున్నాయి. ఇటీవల జవాన్ సినిమాతో బాలీవుడ్‌కి ఎంట్రీ ఇచ్చిన అట్లీ తన తర్వాత సినిమా కూడా బాలీవుడ్ హీరోతోనే ఉండనుందని సమాచారం. బాలీవుడ్ స్టార్ హీరో వరుణ్ ధావన్‌తో అట్లీ ఒక సినిమ చేయనున్నాడట. ఇక ఈ చిత్రంలో కీర్తి సురేష్ హీరోయిన్‌గా నటిస్తుందని వార్తలు వినిపిస్తున్నాయి. దీనికోసం అమ్మడు చాలా కష్టపడుతుందని తెలుస్తుంది. ఇప్పటికే ఆమె అట్లీతో కలిసి ఎన్నోసార్లు కనిపించింది. దీంతో ఈ వార్తల్లో నిజముందని అభిమానులు చెప్పుకొస్తున్నారు. ఇక జవాన్ తర్వాత నాలుగు నెలలు గ్యాప్ తీసుకున్న అట్లీ త్వరలోనే ఈ ప్రాజెక్టును అధికారికంగా ప్రకటించనున్నాడట.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises D.No: 3-88, Gosala village, Penamaluru Mandal, Krishna District 521151(AP), And Published at H.No. 23-3-46, 1st Floor, Katamaraju vari Veedhi, Amaravathi Road, Naidupet, Guntur (District), AP-522002. EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.APTEL/2016/73939. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.